సంపుటం 11 సంచిక 90

రిజిస్టర్ హై. నెం 45 స్థాపితం 1925

గోలకొండ పత్రిక

12-4-58 హైద్రాబాదు శనివారం

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం. ఏ.

4 పేజీలు 7 నయాపైసలు

మాజీగవర్నర్ల వృత్తుల నిషేధం బిల్లు తిరస్కృతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 మాజీగవర్నర్లు న్యాయవాదవృత్తిలాటి పోటి వృత్తులలో ప్రవేశించడాన్ని నిషేధించాలనే మోతీలాల్ మల్లిజా (కాం) అనధికార తీర్మానాన్ని నేడు లోకసభ తిరస్కరించినది ఈతీర్మానాన్ని కొందరు బలపరిచినా ఎక్కువమంది విమర్శించారు రాజ్యాంగం ప్రకారము ఏవృత్తినైనా అనుసరించడానికైనా ఏవ్యక్తికైనా స్వేచ్ఛ ఉన్నదని చాలమంది వాదించారు హోంమంత్రి పంత్ చర్చకు సమాధానమిస్తూ ఈతీర్మానం ముఖ్యంగా ఎవరికి ఉద్దేశించబడిందో (శ్రీ) కె ఎం మున్షీ ఆయన దేశానికి రాజకీయంగా, సాంస్కృతికంగా, సాహిత్య రంగంలో కూడ చాలసేవ చేశారన్నారు ప్రశ్నలు ఈ దృక్పథంతో చూడరాదన్నారు.

100836

శిఖరాగ్ర సమావేశానికి ముందు మాస్కోలో సమావేశం: పశ్చిమరాజ్యాలకు రష్యా సూచన

వాషింగ్టన్, ఏప్రిల్ 11

శిఖరాగ్ర సమావేశానికి ముందు చర్చల్ని ఏప్రిల్ 17 వ తేదీన మాస్కోలో జరపడం సమంజసమని సోవియట్ రష్యా పశ్చిమ రాజ్యాలకు సూచించినది ఈప్రతిపాదన పూర్తిపాఠం నేడు ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్, విదేశాంగమంత్రి డల్లెస్ ప్రభృతులకు అందజేయబడింది అదేవిధమైన ప్రతి యితర పశ్చిమదేశాల అధినేతలకు కూడ అందజేయ బడింది అసలీ ప్రతిపాదనను పశ్చిమరాజ్యాలే చేసినవి రష్యా ఆమోదించినదన్న మాట

సమ్మెలు, బెదరింపులకు దిగవలదని ప్రభుత్వోద్యోగులకు విజ్ఞప్తి

అవి ప్రభుత్వగౌరవాన్ని కళంకపరుస్తాయని శ్రీ బ్రహ్మానందరెడ్డి

ఉపాధ్యాయుల జీతాల హెచ్చింపే ప్రతిపాదనపరిశీలన

తక్కువ ఆదాయం గలవారికి గృహ వసతిని కల్పించే పథకంకూడ పరిశీలనలో ఉంది

అనంతపురం, ఏప్రిల్ 11

సమ్మె బెదిరింపులు, అట్టి యితర చర్యలద్వారా పరిస్థితిని కలుషితం చేయవద్దనీ, ఆచర్యలు ప్రభుత్వ గౌరవానికి కళంకాన్ని ఆపాదిస్తాయనీ రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గత సాయంత్రం యిక్కడ తక్కువ ఆదాయం వచ్చే మునిసిపల్ పనివారి కాలనీకి ప్రారంభోత్సవం చేస్తూ ప్రభుత్వోద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

కార్యాలయాలకు టాడీలు ధరించి లేక పట్టులు లేకుండా హాజరవ్వాలనీ లేక అందరూ ఒక్కసారే సెలవుపెట్టాలనీ ప్రభుత్వోద్యోగులూ, సమ్మెచేయాలనే ఉపాధ్యాయుల నిర్ణయాలను ప్రస్తావించి అట్టి చర్యలు ఆ సమస్యల పరిష్కారానికి దోహదం చేయకపోగా పరిస్థితిని మరింత విషమింపజేయునన్నారు. వారు ఓర్పుతో సహకరించాలనీ, అప్పుడే ప్రభుత్వం తన ఆర్థిక వ్యవస్థను, పరిపాలనా సామర్థ్యాన్ని పెంపొందించుకో గల్గుతుందనీ ఆయ నన్నారు

గత 20 మాసాలలో ప్రభుత్వం ప్రభుత్వోద్యోగులకు కరువు భత్యం రు. 6 పెంచినదనీ, రాష్ట్ర రాజధానిలో ఉండేవారికి మరో రు 6 నగర భత్యాన్ని పెంచినదనీ, గ్రామోద్యోగుల వేతనాలు హెచ్చించబడినవనీ మంత్రి వివరించారు ఇప్పుడిక ఉపాధ్యాయుల జీతాల్ని హెచ్చించే విషయం పరిశీలించబడుతుందన్నారు. తక్కువ ఆదాయం వచ్చేవారికి గృహవసతి పథకాన్ని గురించికూడ ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ఆయన వెల్లడించారు

(యు పి ఐ)

.....

శ్రీమతి విజయలక్ష్మి ఘానా పర్యటన

లండన్, ఏప్రిల్ 11

లండన్‌లోని భారత హైకమీషనర్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఘానా ప్రధాని ఆహ్వానంపై నేడు అక్రాకుబయలుదేరి వెళ్ళింది శ్రీమతి విజయలక్ష్మి ఘానాలో నాల్గురోజులున్న తరువాత భారత ప్రభుత్వంతో చర్చలకు ఢిల్లీ వెడుతుంది

. .

పట్టు, ఉన్ని చేనేత పరిశ్రమాభివృద్ధికి కేంద్రం ధన సహాయం

ఆంధ్రప్రదేశ్‌లో పట్టునార ఫ్యాక్టరీ స్థాపన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

వివిధ రాష్ట్రాలలోను పట్టు, ఉన్ని వస్త్రాలు తయారుచేసే చేనేతపారిశ్రామికులకు ఉపయోగపడే పథకాలను భారత ప్రభుత్వం ఆమోదించింది

ఆంధ్రప్రదేశ్‌లోనికాకినాడ-పెద్దాపురం సమాజ వికాస కేంద్రంలోని రాపర్తివద్ద పట్టునార ఫ్యాక్టరీ నెలకొల్పబడుతుంది ఇందుకుగాను ఋణం గ్రాంటుల రూపంలో 50,000 రూపాయలు మంజూరు చేయబడ్డాయి

ఆంధ్రలో 1200 మంది ఉన్ని చేనేత పారిశ్రామికులకు సహకార సంఘాలు నెలకొల్పబడుతాయి వాటికి వాటాధనం క్రింద 12 000 రూపాయల ఋణం మంజూరు చేయబడింది. ఆంధ్రలో 1600 ఉన్ని చేనేత మగ్గాలను సహకార సంఘాల క్రిందకు తేవడానికి 12 లక్షల రూపాయలు మంజూరు చేయబడ్డాయి పడుగునేత యంత్రాలను అభివృద్ధి చేయడానికి మైసూరులో కార్డింగు యంత్రాలను నెలకొల్పడానికి మొత్తం 77,000 రూపాయలు మంజూరు చేయబడ్డాయి

పునరావాస శాఖ డిమాండ్లకు లోకసభ ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

రు 88 కోట్లవరకూగల పునరావాస డిమాండ్‌లకు నేడు లోకసభ ఆమోదించింది

తూర్పు పాకిస్తాన్ కాందిశీకుల్ని పశ్చిమ బెంగాల్ బయటి రాష్ట్రాలకు పంపాలనే ప్రభుత్వ విధానం పలన డిమాండ్ల మొత్తాన్ని తగ్గించాలనే ఒక కమ్యూనిస్టు సవరణ ఓటుకు పెట్టగా 102-32 ఓట్లతో వీగిపోయింది

తనశాఖపై ప్రతిపక్ష సభ్యులుచేసిన విమర్శల్ని ఖండిస్తూపునరావాసమంత్రి శ్రీ మేహర్‌చంద్ ఖన్నా కాందిశీకుల క్యాంపులలోని 70 శాతం ప్రజలు తమ పట్టణాలనుండి ప్రయివేటు ఆదాయము ఉన్నదని వెల్లడించారు వారికి క్యాంపులలో సహాయంచేయడం పక్షపాతము కాదన్నారు

అణచబడిన తరగతుల లీగ్ మహాసభ

త్వరలో జరప నిర్ణయం

సికింద్రాబాద్, ఏప్రిల్ 11

సికింద్రాబాద్ కాంచిదళితజాతుల లీగ్ అధ్యక్షుడు, మునిసిపల్ కౌన్సిలర్ అయిన శ్రీ సి రాజనరసింహ సికింద్రాబాద్‌లో సాధ్యమయినంత త్వరలో అణచబడిన తరగతుల లీగ్ మహాసభను జరపడానికి తగుఏర్పాట్లు చేసే నిమిత్తం ఈ క్రిందివారితో ఒక ఉపసంఘాన్ని నియమించారు శ్రీయుతులు జి అచ్చయ్య, కె ఆర్ లింగమయ్య, బి మచ్చేంద్రరావు, బి ఎస్ బాల్ రెడ్డి, ఎం మహాదేవరావు కె ఎస్ రాజయ్య, బి దేవరాజన్, ఎస్ బి రాజలింగం, ఎస్. రాజనరసింహ

ఆక్టాయి పన్నువలన వ్యాపార మాంద్యం

దొంగరవాణా, పన్నుల ఎగవేత పెరుగుతున్నట్లు కపాడియా

హైద్రాబాద్, ఏప్రిల్ 11

ఆక్టాయి, వృత్తిపన్ను నిరసన కమిటీ కన్వీనర్ శ్రీ ఠోకర్సీభాయి కపాడియా నేడు విలేఖరుల గోష్ఠిలో ముచ్చటిస్తూ ఆక్టాయిపన్ను సేకరణ విషయమై ప్రభుత్వం కార్పొరేషన్ విధానం ఉభయనగరాలలో వ్యాపారాన్ని మందగింప జేస్తున్న వన్నారు పన్నులఎగవేయడం పెరిగిందన్నారు దీనివలన కార్పొరేషన్ ఆదాయము పెరుగకపోగా దొంగ రవాణావారు బాగుపడతారు

ఈ కమిటీగా ఏర్పడిన వివిధ సంఘాల సర్వసభ్య సమావేశము ఏప్రిల్ 20 న ప్రజాపగిర్జీకోఠీలో జరిగినప్పుడు ఈ విషయమై వ్యాయాన్ని బాగుపడానికి శక్తికొలదీ ప్రయత్నించగలమని ఆయనన్నారు.

బొంబాయిలో పడుపు వృత్తికి ఆంధ్ర బాలికలు

అపహరించిన ఇద్దరి అరెస్టు

బొంబాయి, ఏప్రిల్ 11

ఆంధ్రనుండి ఎత్తుకొని రాబడిన యిరువురు బాలికల్ని బొంబాయి పోలీసులు నేడు రక్షించారు. ఆ బాలిక లిక్కడ బలవంతంగా వ్యభిచార జీవితం గడుపుతున్నారు వారిని ఆంధ్ర నుండి తెచ్చినట్లు ఆరోపించబడే వాలి మహమ్మద్ ఇస్మాయిల్ చంద్రాబాయి లను పోలీసులు అరెస్టుచేసి, ఆ బాలికల్ని పిల్లల గృహంలో చేర్చారు

ఆ యువతుల తలిదండ్రుల కొరకు యిప్పుడు పోలీసులు గాలిస్తున్నారు (యు పి ఐ)

మజ్దూర్ సంఘ కార్మికుల సత్యాగ్రహం

ఏప్రిల్ 14 నుండే ప్రారంభం

హైద్రాబాదు, ఏప్రిల్ 11

జీవన వ్యయ ప్రమాణం పెరిగినందున వేతనానికి రు. 12 అడ్ హాక్ హెచ్చింపు అవసరమనే తమ అభ్యర్థనను త్రోసివేసిన ప్రభుత్వ వైఖరికి నిరసనగా సుమారు 10 వేల మంది వరకూ గల పి డబ్ల్యు డి వర్కుషాపు, ఎలక్ట్రిసిటీ శాఖ, వాటర్ వర్క్సు పనివారు ఏప్రిల్ 14 నుండి "కూర్చుని సత్యాగ్రహం" ప్రారంభిస్తారు

పనికి యిబ్బంది ఏమీ కలగకుండా శాంతియుతంగా పనిగంటలఅనంతరం యింటికి వెళ్ళక కార్యాలయ ఆవరణలో వారు కూర్చుండిపోతారు.

పై మూడు సంఘాల సంయుక్త సమావేశములో ఈ నిర్ణయం గైకొనబడింది ఈ సంఘాలు మజ్దూర్ సంఘానికి అనుబంధంగా ఉన్నవి

కార్మిక సెక్రటేరియట్‌ను హోం సెక్రటేరియట్‌లో విలీనం చేసిన ప్రభుత్వ చర్యకు ఈ సంయుక్త సమావేశం నిరసన తెలిపింది ఆంధ్రప్రదేశ్ ఏర్పడినతరువాత కార్మికశాఖప్రాముఖ్యము తగ్గుతున్నదని ఆరోపించినది

(యు పి ఐ)

భారత కేంద్ర చెరుకు సంఘం వార్షిక సమావేశం

ఏప్రిల్ 15 న కేంద్ర ఆహార మంత్రిచే ప్రారంభోపన్యాసం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

భారతకేంద్ర చెరుకుసంఘం వార్షిక సమావేశాన్ని యిక్కడ ఏప్రిల్ 15వ తేదీన కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ ఎ పి జెయిన్ ప్రారంభిస్తారు ఈ సమావేశం సందర్భంలో వివిధ ఉపసంఘాలు నేటి నుంచీ సమావేశమౌతున్నాయి. అఖిలభారత చెరుకు పంటల పోటీలు, చెరుకు పొలాలకు తీవ్రతరం ఎరువుల వాడకం, కొత్తరకం చెరుకు విత్తనాలు మొదలైన విషయాలపై ఈ సమావేశంలో చర్చ జరుగుతుంది ఆంధ్ర ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బీహారు, పంజాబ్, బొంబాయి, రాష్ట్రాలలో చెరుకు పంట నిర్వహణ వ్యయం నిర్ణయించడానికి జరుగుతున్న కృషి సమీక్షించబడుతుంది

5వ తరగతి పాఠ్య గ్రంథమే ప్రచురణ

విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు వివరణ

హైద్రాబాద్, ఏప్రిల్ 11

పాఠ్యగ్రంథాల ముద్రణ జాతీయకరణ సందర్భంగా ఈ సంవత్సరము 5వ తరగతి తెలుగువాచకాన్నే ప్రభుత్వం చాలముందుగా ప్రచురిస్తున్నట్లు విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు తెలిపారు ముద్రణ సౌకర్యాలు తగినంతగా లేనందుననే వచ్చే సంవత్సరం నుండే 1 నుండి 5 వరకూ అన్ని పుస్తకాలనూ ప్రభుత్వం ప్రచురించడము లేదన్నారు

ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజక వర్గాలు

కాంగ్రెసు అభ్యర్థుల్ని నిలపరాదని నిర్ణయం: యితర స్థానాలకు 24న పార్టీ అభ్యర్థుల నిర్ణయం

హైద్రాబాద్, ఏప్రిల్ 11

లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు ఉపాధ్యాయులు, పట్టభద్రుల నియోజకవర్గాలనుండి పార్టీ అభ్యర్థుల్ని నిలపరాదని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల కమిటీ నేడు నిర్ణయించినది.

చికిత్స పొందుతున్న శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు సౌకర్యార్థం ఎర్రగడ్డ క్షయ ఆసుపత్రిలో జరిగిన ఈ సమావేశానికి ఆయనే అధ్యక్షత వహించారు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, మంత్రులు శ్రీ జె. వి నర్సింగరావు, శ్రీ వి బి రాజు, శ్రీ ఎన్. నరోత్తమరెడ్డి, ఎం పి, శ్రీ మల్లిపూడి పల్లంరాజు, శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణ, పి సి సి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి, కార్యదర్శి శ్రీ పెమ్మరాజు వెంకటరావు హాజరైనారు

విజ్ఞులైన ఉపాధ్యాయులు, పట్టభద్రుల నియోజక వర్గాల్ని పార్టీలకు అతీతంగా ఉంచడానికే నిర్ణయం గైకొనబడిందని ఒకపార్టీ ప్రతినిధి అన్నారు

ఎన్నికలకమిటీ తిరిగి ఏప్రిల్ 24న సమావేశమైఎగువసభకు శాసనసభతదితరనియోజకవర్గాలకు పార్టీఅభ్యర్థుల జాబితాను ఖరారు చేస్తుంది శాసనసభ మొత్తం 90 మందిలో 80మందిని ఎన్నుకొంటుంది

తెలంగాణకు జరిగే అన్యాయాలు

మీర్ అక్బర్ అలీఖాన్ వివరణ

హైద్రాబాద్, ఏప్రిల్ 11

బార్ ఎట్లా శ్రీ అక్బర్ అలీఖాన్, ఎం పి ఒక ప్రకటనలో తెలంగాణకు బడ్జెట్ కేటాయింపులలో చాల అన్యాయం జరుగుచున్నదన్నారు మరో 2 కోట్లను తెలంగాణకు కేటాయించాలన్నారు

ప్రభుత్వం తెలంగాణ శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యుల సమావేశాన్ని జరిపి వారి అభిప్రాయాల్ని వినాలన్నారు తెలంగాణ నగరాలలోని విద్యావంతులలో నిరుద్యోగ నివారణ, తెలంగాణలో పారిశ్రామిక, విద్యాభివృద్ధి- ముఖ్యంగా సాంకేతిక విద్యాభివృద్ధి జరగాలి

హత్యా నేరంలో 10 మందికి మరణశిక్ష

కడప, ఏప్రిల్ 11

కడపజిల్లా ఎలమలచింతల గ్రామంలో గత మేలో సి చిన్నవెంకటరెడ్డితోసహా ముగ్గురిని హత్యచేసిన సందర్భంలో ఉప్పర చిన్నపుల్లయ్యతో సహా 10 మందికి నేడు అడిషనల్ సెషన్స్‌జడ్జి మరణ శిక్షను విధించారు

చిరకాలం వైరంగల ఉభయ పక్షాల వైషమ్యాలే ఈ కూనీలకు దారితీసినవి

యోగవ్యాయామ విద్యా ప్రదర్శనములు

హైద్రాబాద్, ఏప్రిల్ 11

12-4-58 శనివారం సాయింత్రం 6 గంటలకు హైదరాబాద్ శ్రీ వేమన ఆంధ్రభాషా నిలయమందును, 13-4-58 ఆదివారం సాయింత్రం 5 గం॥ శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయమందు శ్రీ యాజ్ఞవల్క్యసంఘంవారి యాజమాన్యం క్రిందను శత యోగ్యతా పత్రములు పొందిన యోగాసన ప్రవీణ శ్రీ నల్లగొండ రామచంద్రరావుగారిచే 84 యోగాసనములు సూర్య నమస్కారములు ప్రాణాయామములు పలు రకములైన శరీర వ్యాయామములు ప్రదర్శించ బడును

శాఖాధిపతి ద్వారానే ఫిర్యాదులు రావాలి

అదేమంచిపద్ధతిఅని చీఫ్ సెక్రటరి పాయ్ వివరణ

హైద్రాబాద్, ఏప్రిల్ 11

ప్రివెంటివ్ డిటెన్షన్‌చట్టంకింద అరెస్టుచేయబడిన ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధ్యక్షుడు అబ్దుల్ వహీద్ ఆవాసీని "సి" క్లాసు జైలులో పెట్టారని, అతనికి యిటీవల గుండెజబ్బు వచ్చిందనీ స్థానిక ఉర్దూ పత్రికలలో వచ్చిన వార్తను చీఫ్ సెక్రటరీ శ్రీ ఎం పి పాయ్ నేడు ఖండించారు

నేటి మధ్యాహ్నం విలేఖరులతో ముచ్చటిస్తూ ఆవాసీని మొదటినుండి "ఎ" తరగతి జైలులో ఉంచి అన్ని సౌకర్యాలనూ కల్పిస్తున్నట్లు తెలిపారు అతని ఆరోగ్యం బాగానేఉంది

మూడే ఫిర్యాదులు

తన అధ్యక్షతలో తెలంగాణఉద్యోగుల పిటీషన్‌లపరిశీలనకు నియమింపబడిన కమిటీకి ఇప్పటికి మూడేఫిర్యాదులు వచ్చినవనీ, అందు ఒకటి గెజిటెడ్ ఉద్యోగినుండి, రెండు నాన్ గెజిటెడ్ ఉద్యోగులనుండి వచ్చినవనీ పాయ్ అన్నారు రెండు వ్యక్తిగతమయినవి ఒకటి ఒక పాఠశాల ఉపాధ్యాయునికి సంబంధించినది చాల అభ్యర్థనలు చేయబడినవి కాని లీనీకరణకు సంబంధించినవి కావు

ఫిర్యాదులు సూటిగా కమిటీకిరావడంలో తిరిగి ఆ కేసుకు సంబంధించిన వివరాలు ఆ శాఖాధిపతినుండి రావడంలో జాప్యం జరుగుతుందనీ, శాఖాధిపతి ద్వారా వస్తే పిటిషన్‌తోపాటు వివరాలన్నీ ఉంటాయనీ శ్రీ పాయ్ అన్నారు శాఖాధిపతిద్వారానేప్రభుత్వాధికారులకు ఫిర్యాదులు రావడమనేది దశాబ్దాలుగా జరుగుచున్నదని అన్నారు ఏ ఫిర్యాదులోనయినా శాఖాధిపతి చెప్పవలసింది ఉంటుంది. ప్రభుత్వంగాని కమిటీగాని వారితో సంప్రతించకుండా నిర్ణయాలు తీసుకోదు

పాయ్ బోధన్ పర్యటన

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డితో పాటు చీఫ్ సెక్రటరీ పాయ్ కూడా ఏప్రిల్ 14 వ తేదీన బోధన్ వెడుతారు

లారీ అపహరణ

కొత్తగూడెం, ఏప్రిల్ 11

ఏప్రిల్ 9 వ తేదీరాత్రి కొత్తగూడెము వద్ద ఒక మోటార్ లారీని ఎవరో తెలియని ముగ్గురు అపహరించారు

ఆ ముగ్గురూ సహకార సంఘ భవనము ముందున్న ఆలారీవద్దకు వెళ్ళి క్లీనర్ హాసన్‌ఖాన్‌నులేపి సులానగర్‌లో నివసిస్తున్న లారీయజమానివద్దకు దానిని తీసుకొని వెళ్ళాలన్నారు క్లీనర్ వారు చెప్పినది నమ్మి తీసుకోవెళ్ళనిచ్చాడు మెషిన్‌శాఖం చెవి డ్రయివరువద్ద ఉన్నందున దొంగలు మరోశాఖంచెవి ఉపయోగించారు లారీ రైల్వేలెవల్ క్రాసింగ్ వద్దకు వచ్చేసరికిదిగివెళ్లిపామనివారుక్లీనర్‌కు చెప్పారు

శ్రీ మందరం చంద్రారెడ్డి అనే అటవీ కంట్రాక్టర్‌కు చెందిన ఈ లారీ విలువ రు 30 వేలు రాష్ట్రంలోని పోలీసుస్టేషన్లన్నింటికి సమాచారం అందింది లారీని అపహరించినవారికై గాలిస్తున్నారు

మైసూరులోఅంతర్జాతీయ మహాసభ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

వ్యవసాయ ఆర్థిక వేత్తల అంతర్జాతీయ మహాసభ 7 వ సమావేశము ఆగస్టు 24 నుండి సెప్టెంబర్ 4 వరకూ మైసూరులో జరుగుతుంది ఈ సంఘ సమావేశాలుఆసియాదేశములోజరుగడం యిదే ప్రథమం

కన్నకుమార్తెలచే పితృహత్య?

బొంబాయి, ఏప్రిల్ 11

దళరా ఉత్సవ సందర్భంలో గత అక్టోబర్‌లోమంత్రవిద్యను ఇరువురు బాలికలకు నేర్పి ఆవిద్య పట్టుయివ్వడానికి గాను తమ తండ్రిని బలియివ్వాలని చెప్పినట్లు ఆరోపించబడిన ఆరుగురు వార్లిస్త్రీలను థానా అడిషనల్ సెషన్స్‌జడ్జి డిజి గానే నేడు విడుదలచేశారు

బజ్యాజివాయ అనేవాడు తన యిరువురు కుమార్తెలచే హత్యచేయబడినాడు ఆ కుమార్తెలపేర్లు నవామి(15) పతేరి (10) మొత్తం 7 గురు వృద్ధస్త్రీలు వారిచే ఈ పని చేయించారని ఆరోపణ అందోకస్త్రీ ఆతరువాత చనిపోయింది

గత అక్టోబర్ 5 న బజ్యాజి వాయను అడవులకు తీసుకొని పోయి చంపివేశారని మాంసాన్ని వండి ఆబాలికలు తిన్నారట

(యు పి ఐ)

.....

విద్యార్థులలోక్రమశిక్షణ లేమి

లోకసభలో అసంపూర్ణచర్చ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

విద్యార్థులలో క్రమశిక్షణ లేమి, దానిని ఎలా పరిష్కరించాలి అనేఅంశంపై డా॥ దిఘోరావు ప్రతిపాదించిన అనధికార తీర్మానంపై నేడు లోకసభ చర్చ జరిపింది కొత్త రకం పరీక్షా పద్ధతి అవసరమని ఈ సందర్భములో బిల్లు ప్రతిపాదకుడన్నారు

అయితే బిల్లుపై చర్చ పూర్తి కాకుండానే సభ సోమవారం నాటికి వాయిదా పడింది

లా కమిటీని నియమించాలని విజ్ఞప్తి

ఏలూరులో గవర్నర్‌కు బార్ అసోసియేషన్‌చే

ఏలూరు, ఏప్రిల్ 11

ఇక్కడి హైస్కూల్ ఆవరణలో జరిగిన బహిరంగసభలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ ప్రసంగిస్తూ భారతదేశం క్రమశిక్షణగల బలమైన రాజ్యంగా అభివృద్ధిచెందాలన్నారు మునిసిపల్ అధ్యక్షుడు శ్రీ వెంకటరావు అధ్యక్షతవహించారు

గవర్నర్ వెంట శ్రీమతి లలితా సచార్, మిలటరీ సెక్రటరీ మేజర్ యశోధన్‌సింగ్, ఎ. డి సి కెప్టెన్ వీరేంద్ర ప్రతాప్, ఆంతరంగిక కార్యదర్శి శ్రీ చబీల్‌దాస్ మొన్న ఉదయం పశ్చిమ గోదావరి జిల్లాలో నాల్గురోజులపాటు పర్యటించే నిమిత్తం యిక్కడికి వచ్చారు స్టేషన్‌లో కలక్టర్ శ్రీ కె ఎస్ ప్రకాశరావు, జిల్లా జడ్జి శ్రీ టి మోహన్‌రావు ప్రభృతులు స్వాగతమిచ్చారు

ఏలూరు బార్ అసోసియేషన్ గవర్నర్‌కు మెమోరాండంను సమర్పిస్తూ ప్రముఖ లాయర్లతో రాష్ట్రానికి ఒక లా కమిటీని నెలకొల్పాలని సూచించారు ఈ అంశాల్ని పరిశీలించడం జరుగుతుందని గవర్నర్ వాగ్దానంచేశారు. లాయర్‌గా తానూ స్వాతంత్ర్యం సమరంలో లాయర్లు చేసిన కృషికి గర్విస్తున్నానన్నారు

అన్నామలై విశ్వవిద్యాలయం

పరీక్షలకై మే మొదటివారంలో తెరవ బడుతుందట

మద్రాసు, ఏప్రిల్ 11

విద్యార్థులతో వచ్చిన తగవుల కారణంగా మూసివేయబడిన అన్నామలై విశ్వవిద్యాలయం వార్షిక పరీక్షలకు మాత్రమే మే మొదటి వారంలో తెరవ బడుతుందని వైస్ ఛాన్సలర్ శ్రీ నారాయణస్వామి పిళ్ళై ప్రకటించారు

కాంగ్రెసు అభ్యర్థికే వ్యతిరేక ప్రచారం

బుగ్గారం ఉపఎన్నికలో జరిపినవారి ప్రవర్తనపై విచారణకు పి.సి.సి. కార్యవర్గంచే కమిటీ ఏర్పాటు

హైద్రాబాద్, ఏప్రిల్ 11

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కార్యవర్గం యిటీవల బుగ్గారం నియోజక వర్గంనుండి రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఉపఎన్నికలో పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేసిన వారి ప్రవర్తనపై దర్యాప్తు చేయడానికై శ్రీ విజయ భాస్కరరెడ్డి, మీర్ సయ్యద్ అహ్మద్ అలీఖాన్‌లతో ఒక కమిటీని నియమించినది

పార్టీప్రయోజనానికి వ్యతిరేకంగా పనిచేసినందుకు యిప్పటికే పంజాయితీ యివ్వమని ఒక శాసనసభ్యుడికి నోటీసు యివ్వబడింది

ఎ ఐ సి. సి జనరల్ సెక్రటరీగా నియమించబడిన శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు పి సి సి అధ్యక్షపదవికిచ్చిన రాజీనామాను కూడా కార్యవర్గం పరిశీలించినది శ్రీ అల్లూరి కాంగ్రెసుకు చేసినసేవల్ని ప్రస్తుతిస్తూ చాలమంది సభ్యులు ప్రసంగించారు శ్రీఅల్లూరి రాజీనామా లేఖ ఏప్రిల్ 24న సర్వసభ్య సమావేశం ముందుంచబడుతుంది అప్పుడే కొత్త అధ్యక్షుడు ఎన్నుకొనబడుతారు

కొన్ని ఎన్నికల దరఖాస్తుల్ని కార్యవర్గం పరిశీలించినది అలంపురం నియోజక వర్గంనుండి శ్రీఈశ్వరరెడ్డి గాక శ్రీ పాగవుల్లారెడ్డి పి సి సి జెనరల్ సెక్రటరీగా ఎన్నికైనట్లు ప్రకటించినది రిటర్నింగ్ ఆఫీసర్‌గా ఉంటూ వరంగల్ జిల్లా పర్కాల నియోజకవర్గంనుండి పి సి సి జెనరల్‌గా ఎన్నికైన శ్రీ డి వీరగోపాలరెడ్డికి సంజాయిషీ యిమ్మని నోటీసు యివ్వాలని నిర్ణయించినది

కృష్ణాజిల్లాలో డి సి సి స్థానే ఒక అడ్‌హాక్ కమిటీ నామినేట్ చేయడానికి కార్యవర్గం పి సి సి ప్రధాన కార్యదర్శికి అధికార మిచ్చినది తాలూకా, పట్టణ కమిటీల ఎన్నికలకు తేదీలను నిర్ణయించడానికి కూడా కార్యదర్శికి అధికార మివ్వబడింది ఉపాధ్యక్షుడు శ్రీ ఎ సి సుబ్బారెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించారు

ట్రెజరీలు,ఖాతాలసర్వీసు

హైద్రాబాద్, ఏప్రిల్ 11

1958 ఏప్రియల్ 1 వ తేదీ నుండి ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలోని ట్రెజరీలు ఖాతాల పరిపాలనా నిర్వహణకు ప్రత్యేకంగా గెజెటెడ్, నాన్ గెజెటెడ్ సర్వీసులను ఏర్పాటుచేస్తూ ప్రభుత్వం ఉత్తరువు చేసింది ఒక్క విద్యుచ్ఛక్తి శాఖ లెక్కలు మాత్రము యీ సర్వీసులో చేర్చబడలేదు ఈసర్వీసులలోని సిబ్బందికి ప్రత్యేకంగా జీతాల స్కేళ్ళు, సర్వీసు నిబంధనలు అమలు పరచబడుతవి. ఆంధ్ర ప్రదేశ్ జీవిత భీమా నిధి శాఖ, ప్లానింగ్ శాఖ క్రిందగల ఖాతాల విభాగం, లోకల్ ఫండ్ ఆడిట్ శాఖ, యీ కొత్త సర్వీసులో చేర్చబడుతవి గెజెటెడ్ సర్వీసు ట్రెజరీ ఖాతాల సర్వీసు - అనీ, నాన్ గెజెటెడ్ సర్వీసు ట్రెజరీ ఖాతాల సబార్డినేట్ సర్వీసు - అనీ వ్యవహరింపబడుతవి

రాష్ట్రంలోని ట్రెజరీలు, సబ్ ట్రెజరీలపై సాధారణ పరిపాలన నిర్వహణాధికారి కొత్తగా ఏర్పరచబడిన ట్రెజరీల, ఖాతాల డైరెక్టరుకు వుంటుంది రివిన్యూబోర్డుకు యీవిషయములో ఉండే బాధ్యతలు తొలగింపబడినవి

సభాపతి పర్యటన

హైద్రాబాద్, ఏప్రిల్ 11

ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి శ్రీ ఎ కాశేశ్వరరావు ఏప్రిల్ 14వ తేదీ సాయంత్రం 5 గంటలకు కారులో బయలుదేరి నందిగామ కంబళచర్ల, విజయవాడ ప్రాంతాలు పర్యటించటానికి వెళ్ళారు ఏప్రిల్ 15, 16, 17 తేదీలలో వారు విజయవాడలో మకాం చేస్తారు

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ తరువాతి సమావేశం

ఏప్రిల్ 15వ తేదీన జరుగుతుంది

రాష్ట్రాలలో సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు

2 కోట్ల రూపాయలకుపైగా గ్రాంటులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

తమ తమ రాష్ట్రాలలో 1957-58 వ సంవత్సరంలో అమలు జరిగిన సాంఘిక సంక్షేమ కార్యక్రమాల పురోగతి నివేదికలను ఆయా రాష్ట్రాల సాంఘిక సంక్షేమ సంస్థల అధ్యక్షులు యీ ఉదయం యిక్కడ ప్రారంభమైన సమావేశంలో సమర్పించారు

క్రింద పేర్కొన్న విధంగా ఆయా రాష్ట్రాలలో సాంఘిక సంక్షేమ కేంద్రాలు నెలకొల్పబడ్డాయి

ఆంధ్రప్రదేశ్ 159 అస్సాం 89 బీహారు 89 బొంబాయి 829 కేరళ 90 మధ్యప్రదేశ్ 216 మద్రాసు 107 ఒరిస్సా 87 పంజాబు 124 రాజస్థాన్ 81 ఉత్తర ప్రదేశ్ 241 పశ్చిమ బెంగాలు 108 జమ్ము, కాశ్మీర్ 27 ఢిల్లీ 80 హిమాచల్ ప్రదేశ్ 40 మణిపూర్ 20 త్రిపురా 18 పాండుచ్చేరి 15

వివిధ రాష్ట్రాలలో సాంఘిక సంక్షేమ కేంద్రాలలో మొత్తం 1998 మంది గ్రామసేవికలు పనిచేస్తున్నారు వృత్తిబోధకులసంఖ్య 1156 దాయాల సంఖ్య 1820 వీరికితోడు మరో 254 గురు ముఖ్య సేవకలూ, 104 గురు మంత్రసానులూ కూడా పని చేస్తున్నారు

వివిధ రాష్ట్రాలలో సంక్షేమ కార్యక్రమ నిర్వహణ సంఘాలు మొత్తం 268 ఏర్పడ్డాయి వాటి సభ్యత్వం 2539 ఉంది వారిలో 2129 మంది అధికారులూ, 410 మంది అధికారులూను

నాగాకొండల ప్రాంతంలోకూడా సాంఘిక సంక్షేమ కార్యక్రమ సలహా సంఘం ఒకటి నెలకొల్పబడింది 1958 ఏప్రిల్

డా॥ రాధాకృష్ణన్‌కు ఎలిజబెత్ విందు

విండ్సర్ (ఇంగ్లండ్) ఏప్రిల్ 11
విండ్సర్ కాశిల్‌లో భారత ఉపరాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ నిన్న ఎలిజబెత్ రాణితో విందుకుడిచారు

మౌంట్‌బాటన్, శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ప్రభృతులు హాజరైనారు.

కార్పొరేషన్లపై పార్లమెంటరీ కంట్రోలు

పరిశీలనకు కాంగ్రెసుపార్టీ ఉపసంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11
పబ్లిక్ కార్పొరేషన్‌ల వంటి స్వయం నిర్ణయాధికారంగల సంస్థల పరిపాలనా నిర్వహణలో ప్రభుత్వం, పార్లమెంటు ఎంతవరకూ కంట్రోలును కలిగి ఉండాలనే అంశాన్ని నిర్ణయించడానికి కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం ఒక ఉపసంఘాన్ని నియమించినట్లు తెలుస్తున్నది

10 మంది సభ్యులుండగల ఈ కమిటీకి రక్షణమంత్రి శ్రీ వి కె కృష్ణ మీనన్ అధ్యక్షులుగా ఉంటారు శ్రీ టి ఎన్ సింగ్ కన్వీనర్ శ్రీయుతులు ఫిరోజ్‌గాంధీ, ఆర్ ఆర్ మొర్రారా, మహావీర్ త్యాగి, ఎన్ సి కాస్లీవాల్, డా॥ పి. సుబ్బరాయన్ హెచ్ సి. దాసప్ప జస్వంతరాయ్ మెహతా, ఎన్ జి రంగా సభ్యులు.

మల్బరీ చెట్లకు ఎరువులు వేసే కొత్త పద్ధతి

మాస్కో, ఏప్రిల్ 11
వెర్గానా అనే ఉజ్బెక్ నగరంలోని పట్టుపరిశోధనా కేంద్రంలో, మల్బరీ చెట్లకు ద్రవ పోస్ఫేట్ ఎరువులను మీదనుండి వేసే పద్ధతి కనుగొనబడింది వేళ్ళ దగ్గర ఎరువులు వేయడంపద్ధతి కంటె యీ కొత్తపద్ధతివల్ల మొక్కలకు సత్తువ ఎక్కువవుతుందనీ, చెట్లు వేగంగా ఎదుగుతాయనీ రేడియో ధార్మిక ఐసోటోపుల పద్ధతిద్వారా నిర్ధారణ చేయబడింది ఈ విధముగా ఎరువులు యంత్రాల సాయంతో వేయవచ్చును ఈ ఏడాది ఉజ్బెకిస్తాన్‌లోని చాల ప్రాంతాలలో కృత్రిమ పద్ధతులద్వారా మల్బరీ చెట్ల పెంపకం జరుగుతుంది (టాస్)

అమ్మకంపన్ను సలహా సంఘం

తెనాలి ఏప్రిల్ 11
ఆంధ్ర ప్రభుత్వం 16 మంది సభ్యులతో యేర్పరచిన అమ్మకం పన్ను సలహాసంఘంలో ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధి లేకపోవడం మిక్కిలి విచారకరం అని గుంటూరుజిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యాచరణ సంఘ సభ్యులుగు శ్రీ కె రోశయ్య ఒక ప్రకటనచేస్తూ యిలా వ్రాస్తున్నారు

"ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన పరిశ్రమయగు రైస్‌మిల్లు వ్యాపారమునకు సంబంధించిన ప్రతినిధి లేకుండా ప్రభుత్వం అమ్మకంపన్ను సలహా సంఘమును ఏర్పరచటం అన్యాయం శ్రీ జాజాయను శాసనసభ ప్రతినిధిగాతీసుకున్నారేగాని మిల్లర్ల ప్రతినిధిగా మాత్రంగాదు పరిపాలనకు సహాయపడవలసిన సంఘముల నిర్మాణంలో రాజకీయాలు ప్రవేశించడం దురదృష్టకరం ఇప్పటైనా రైస్ మిల్లర్ల ప్రతినిధికి అవకాశం కల్పించటం ప్రభుత్వ ధర్మం యీ ధర్మమును ప్రభుత్వం నెరవేర్చాలి"

మహబూబాబాద్ తాలూకాలో శ్రీ కె వి, శ్రీ రామచంద్రారెడ్డి గార్ల పర్యటన

హైదరాబాద్, ఏప్రిల్ 10
ఇరిగేషన్ విద్యుచ్ఛక్తిశాఖలమంత్రి శ్రీ కె వి. నర్సింగరావు, ఎ పి సి సి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్ రామచంద్రారెడ్డి యీ నెల 8 వ తేదీన మహబూబాబాద్ తాలూకాలో పర్యటించారు శ్రీ నరసింగరావు తాలూకాలో గల 12 మండల కాంగ్రెసు కమిటీల సమావేశాల్లో ప్రసంగించి వారివారి కార్యరంగాల్లో కార్యక్రమాల్ని ఏర్పాటు చేసుకొని ఒక క్రమపద్ధతిని పని చేయడానికి, సభ్యులను చేర్పించడానికి, నిర్మాణ కార్యక్రమాలను నిర్వహించే క్రియాశీల సభ్యులఱట్లను ఏర్పాటు చేయడానికి గల అవశ్యకతలను ఉద్బోధించారు

5 వ తేదీన శ్రీ రామచంద్రారెడ్డి ఆలేరులో పాఠశాలభవనానికి ప్రారంభోత్సవంజరిపారు ఆయన పోలూరు నెల్లికుదుర్లలో మండల కాంగ్రెసు కమిటీల కార్యాలయాలక కూడా ప్రారంభోత్సవం జరిపారు (ఎ ఎన్ ఎస్)

విళంబి సం॥ చైత్ర బ॥ నవమి
రా 6-47 శ్రవణం పూర్తి
ఉ వ 9-49 మొ 11-33 వరకు
(శాలివాహన శకము 22-1-1880)
1958 ఏప్రిల్ 12 శనివారము

చీకటిలో దీపం

"జనులలో యెంత ఉత్సాహం మందగించునో పని చేయుటకు నాకు అంత అధికోత్సాహము కలుగుచుండును. ఎదుట యెంత గాఢాంధకారముండునో దీపమునకు అంత మంచిది కారణమేమనగా చీకటిలో దీపకాంతి అధికముగా వ్యాపించును. కనుక ఇటువంటి ఘట్టములను చూచి నీరుని రాశపడకండి. మీదుమిక్కిలి ఉత్సాహముతో పనులుచేసి నుచుపొండి"

—వినోబా

గోలకొండ పత్రిక
ఫోన్. నెం. 3280
1958 ఏప్రిల్ 12
శనివారము

నీగ్రో గాయకుని షష్టిపూర్తి

ఈవారము మన దేశములో జరిగిన సభలయందు, సమావేశాలయందు, సర్వవిధాల ప్రత్యేక విశిష్టతను కలిగిన సమావేశము మిస్టర్ పాల్ రాబ్సన్ షష్టిపూర్తి ఉత్సవము. మన దేశములోని ప్రముఖులందరును యీ ఉత్సవముతో ప్రత్యక్షముగనో, పరోక్షముగనో సంబంధము కలిగించుకొనినారు జాతీయ సాహిత్య అకాడమి అధ్యక్షులు, ఆధునిక ప్రపంచ మహారచయితలలో అగ్రశ్రేణి నలంకరించు కళోపాసకులు నైన, భారత ప్రధాని శ్రీ జవహర్ లాల్ నెహ్రూ యీ సందర్భమున యీ నీగ్రో గాయకునికి తమ హృదయపూర్వక అభినందనలు తెలిపినారు. లోకసభలో మిస్టర్ పాల్ రాబ్సన్‌కు అభినందనలు తెలుపుచు ప్రసంగములుజరిగినవి. బొంబాయిలో పెద్దయెత్తున ఒక అభినందన సభ జరిగినది ఈ సభకు బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మిస్టర్ చాగ్లావంటి మేధావి అధ్యక్షత వహించుట యీ సభ ప్రాధాన్యతను ఋజువుచేయుచున్నది.

మిస్టర్ రాబ్సన్ అమెరికా దేశీయులైన నీగ్రోజాతివారు అమెరికాలో రాజ్యాంగము ప్రకారము రంగువిచక్షణ నేరమైనప్పటికిని, శ్వేతముఖులు యీ నాటికిని యీ విభేదమును పాటించుచు తెల్లనిచర్మములేని మానవులను జంతువులకన్న హీనముగా జూచుచున్నారు ఆ విధముగా ఆ శ్వేతముఖులు అసహ్యించుకొను నీగ్రో జాతియందు ఉద్భవించి, తన కళా ప్రావీణ్యముచలన సమస్త ప్రపంచముయొక్క జోహారులను పొందుచున్న గాయక శిరోమణి మిస్టర్ పాల్ రాబ్సన్. సంగీత ప్రపంచమున జగదారాధ్యుడైన మిస్టర్ రాబ్సన్ అమెరికాలోని రంగువివిధేదాలను రూపుమాపుట కొరకు యావచ్ఛక్తితో కృషి గావించినారు. ఈ కృషి సకల ప్రపంచముయొక్క మన్ననలను పొందినది.

మిస్టర్ రాబ్సన్ కంఠము అత్యంత శ్రావ్యమైనది కోకిల మధుర స్వరమును మరపింపజేయు ఆయన గానమునకు ప్రపంచము సమ్మోహితమైనది కరుణరస ప్రధానమైనది ఆయన సంగీతము. హృదయములో ఎక్కడనో దాగుకొనియున్న వేదన, ఆయన గానములో ప్రకటితమగుచుండును. ఈ వేదన కేవలము వ్యక్తిగతమైనది కాదు; స్వీయ సుఖదుఃఖములకు సంబంధించినదికాదు. మానవ జాతియందు వ్యాప్తి పొందుచున్న విద్వేషమును జూచి, ప్రేమార్ద్ర హృదయుడైన కళోపాసకుడు పొందు ఆవేదనయే మిస్టర్ రాబ్సన్ పాటలలోని వేదనయని చెప్పినచో యీనాడు భారతదేశములో మిస్టర్ పాల్ రాబ్సన్ షష్టిపూర్తిపట్ల మేధావులందరును ప్రకటించుచున్న ఆనందాతిశయమునకు కారణము వెల్లడికాగలదు.

మిస్టర్ రాబ్సన్ గాయకుడే కాదు, మంచి నటకుడుకూడ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన షేక్స్పియర్ విషాదాంత నాటకాలలో నాయకుని పాత్రను అత్యంత ప్రతిభావంతముగా నిర్వహించిన నటకాగ్రేసరుడు మిస్టర్ రాబ్సన్. తన నటనా ప్రావీణ్యముచేత షేక్స్పియర్ హృదయమును ప్రేక్షకులకు అవగతముగావించిన ప్రతిభావంతుడు మిస్టర్ రాబ్సన్. కళ కళకొరకేయని భావించువాడు కాడు మిస్టర్ రాబ్సన్. సమస్త కళలయొక్క ఆదర్శము విశ్వశ్రేయస్సు అని పూర్వులు నిర్వచించిన ఆదర్శమును మిస్టర్ పాల్ రాబ్సన్‌గూడ తన ఆదర్శముగా జేసికొనినాడు. "దిగిరాను దిగిరాను దివిమండిభువికి" అని భావించి "లోకముతో మనకేమిటి, లోలాక్షిరాపోద" మని భావించు కళోపాసకులవలె ఇల్లుదహించుకొని పోవుచుండగా, సంగీతోన్మత్తుడై, వీణను చేబట్టి పరిసరములను మరచిపోవు ప్రబుద్ధుడు మిస్టర్ పాల్ రాబ్సన్ కాడని ఆయన జీవితము అడుగడుగున ఉద్ఘోషించుచున్నది

మానవుల హక్కులకొరకు, మానవత్వము గౌరవించుట కొరకు పోరాడుచు జీవితము గడపుచున్న మహనీయుడు మిస్టర్ పాల్ రాబ్సన్. భారత దేశము స్వరాజ్యముకొరకు ఇంగ్లీషువారితో పోరాడిన సందర్భమున, భారత స్వాతంత్ర్యోద్యమమును బలపరిచిన కొందరు ప్రపంచ మహనీయులలో మిస్టర్ పాల్ రాబ్సన్‌ను గూడ ప్రత్యేకముగా పేర్కొనవలసియున్నది. భారతీయ సంగీతమునందుగూడ ఆయన శ్రద్ధ వహించినారు. ఆయన పాటలు జగత్ప్రసిద్ధి గాంచినవి మిస్టర్ రాబ్సన్‌కు భగవంతుడు దీర్ఘాయురారోగ్యములను ప్రసాదించవలెనని భారతీయులందరు ఏకకంఠముగా ప్రార్థించుచున్నారు.

గోవా జైలునుండి సుధా జోషి విడుదలకు అభ్యర్థన

ప్రధాని నెహ్రూ వద్దకు జనసంఘ మహిళల రాయబారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10
జనసంఘం యొక్క ఏడుగురు సభ్యురాండ్రు శ్రీమతి మాలతీబాయి పరాంజపే నాయకత్వాన ప్రధాని నెహ్రూను కలసి గోవా జాతీయ మహాసభ అధ్యక్షురాలగు శ్రీమతి సుధాజోషిని గోవా జైలునుండి త్వరలో విడుదల చేయించేందుకు ప్రయత్నించ వలసినదిగా కోరారు ఈ ప్రతినిధివర్గం నెహ్రూకు 98 వేల మహిళలు సంతకాలుచేసిన మెమొరాండాన్ని ఈ సందర్భంలో అందచేశారు ప్రధానినెహ్రూ శ్రీమతి జోషి విడుదలకు భారత ప్రభుత్వం కృషిచేస్తూనే ఉన్నదని అయితే ప్రభుత్వ ప్రయత్నం త్వరలో సఫలీకృతం కాగలదని తాము ఆశించడం లేదని అన్నారు శ్రీమతి జోషికి తాము పంపే పార్శిళ్ళు అందడం లేదని తెలుపగా వానిని రెడ్‌క్రాస్ ద్వారా పంపడం ఉచితమని సలహా ఇచ్చారు నెహ్రూ

ప్రజలు విరివిగా విరాళాలు యిస్తేనే వైద్య కళాశాల

వరంగల్ విషయంలో సాధ్యమౌతుందట: తెలంగాణలో వైద్యసౌకర్యాల కొరత

(స్వకీయ విలేఖరి)
వరంగల్ ఏప్రిల్ 11
వరంగల్లు, కాకినాడ మరియు తిరుపతి పట్టణములలో మూడు మెడికల్ కాలేజీలను స్థాపించుటకు అదైనా ప్రజలు 20 లక్షల నుండి 80 లక్షల రూపాయల వరకు విరాళంగా దానమిచ్చే పక్షంలో కేంద్రప్రభుత్వంతరపున కాలేజీలు యీ నగరములలో ఏర్పాటు చేయుటకు, 50 లక్షల రూపాయలు ప్రతి ఒక్క కాలేజీకి గ్రాంటుగా ఇచ్చుటకు సిద్ధంగా యున్నదని నేడు ఇక్కడ అతివిశ్వసనీయులైన వారిద్వారా తెలుస్తున్నది

వరంగల్ మేరకు యీ విషయంలో కొన్ని రోజులక్రితం డా॥ బంకట్ చంద్రావచ్చి కాలేజి స్థాపన గురించిన విషయమంతా సేకరించి ప్రభుత్వానికి నివేదించారు తెలంగాణ ప్రాంతంలో వరంగల్ నగరం యీ కాలేజి స్థాపనకు చాలా అనువైనదనీకూడా వారి నివేదికలో తెల్పబడిందట

వరంగల్ నగరం అటు నల్లగొండ జిల్లాకు ఇటు ఖమ్మం, కరీంనగరం జిల్లాలకు చాలా దగ్గరగాయున్న కారణంగా ఇక్కడ ఒక ఆసుపత్రిఇది వరకే ఉన్నందువల్ల యీ ప్రదేశం కాలేజి స్థాపనకు చాలా అనువైనదని కూడా తెల్పబడింది ప్రజలు యీవిషయంలో ముందుకువచ్చి తగినంత ధన సహాయం చేసిననాడే ఇది సాధ్యమౌతుందని తెల్పబడుతున్నది

ప్రజల ఉదారత

వరంగల్ ప్రజల ఉదారతా సాహసాల విషయం అందరికీ తెలిసిందే మహాత్మాగాంధీ మెమోరియల్ నిర్మాణ కాలంలో ప్రజలు 2 లక్షల రూపాయలను విరాళంగా ఇచ్చినారు తర్వాత ఆయుర్వేద కాలేజీ ఇంజనీరింగ్ కాలేజీలకు శ్రీయుతులువింగిలి బ్రదర్సు, లక్షల విలువచేసే భవనములను యిచ్చారు శ్రీమతి ఆకాశపు ఆనాతలక్ష్మి దేవమ్మ సంస్కృత కాలేజీని నడుపుతున్నారు

వరంగల్ జిల్లా ప్రజలు తమ సాయశక్తులా ప్రభుత్వంతో సహకరిస్తూనే యున్నా వారికి మాత్రం తగిన సౌకర్యం లభించుటలేదని అభిజ్ఞులు భావిస్తున్నారు వారు ఏ ఉద్దేశంతో భూరి విరాళములను ఇచ్చినారో ఆ ఉద్దేశాలు పూర్తిచేయబడటంలేదని కూడా భావించు తున్నారు

ఆసుపత్రులలో సౌకర్యాలులేవు

మహాత్మాగాంధీ మెమోరియల్ దవాఖానా స్థాపన కాలంలో ప్రజలు విరాళాలు ఇచ్చే పక్షంలో అన్ని వస్తు పరికరాలతో - ఉస్మానియా దవాఖానా మాదిరిగా ఇక్కడకూడా ఒక పెద్ద దవాఖానా ఏర్పాటు చేయగలమని మాజీ హైద్రాబాద్ ప్రభుత్వం అన్నది దానిమేరకు ప్రజలు 2 లక్షల రూపాయలను విరాళంగా ఇచ్చారు అంతే మొత్తంతో నూతన వైద్యశాల నిర్మించబడినది, కాని ప్రస్తుతం ఆ వైద్యశాలలో 160 మంచాలే యున్నవి ఇవి మూడు నాల్గు జిల్లాల నుండి వచ్చేశేష జనానికి ఏ మాత్రం సరిపోవటంలేదు పైగా శస్త్ర, ముక్కు, గొంతు విభాగంలో పనిచేసే డాక్టర్ 6 మాసాల క్రితం తబాదిలా చేయబడినా ఇంతవరకు మరెవ్వరినీ నియమించక పోవటం చాలా విచారకరమని భావించబడుతున్నది ఇదే కాక హన్మకొండలోగల ప్రసూతిశాలలో పనిచేసే లేడీ డాక్టరు తబాదిలా చేయబడి ఇంతవరకు ఆరు మాసాలాలమైనా ఇంకో డాక్టరును పంపించకపోవటంవల్ల ప్రజలకు ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు చాలా ఇబ్బంది కలుగుతూంది ఆ కారణంగా జిల్లా మెడికల్ ఆఫీసర్ మహాత్మాగాంధీ ఆసుపత్రిలో పనిచేసే లేడీ డాక్టర్ని హన్మకొండ మార్చిన కారణంగా ఆదవాఖానాలో స్త్రీ రోగులను చూచుట సరిగా జరుగటంలేదట . మూడు సార్లు ప్రభుత్వం ముగ్గురు డాక్టర్లను హన్మకొండకు తబాదిలా చేసినావారు ఇక్కడికిరావటానికి ఇష్టపడక తిరిగి కేన్సిల్ చేయించుకొన్నట్లు తెలుపబడుతున్నది ప్రస్తుతం మరెవాడ దవాఖానాలో పనిచేసే డా॥ అంజదలీ యం యస్ కోర్సు చదువుటకు విశాఖపట్టణం తబాదిలా చేయబడటంతో స్థానికంగా యున్న మూడు దవాఖానాలలో డాక్టర్లకొరతఏర్పడిందని భావించబడుతూంది. మహాత్మాగాంధీ మెమోరియల్ దవాఖానాలో నిజంగా విచారిస్తే ఇద్దరే ఇద్దరు డాక్టర్లు సర్జికల్ మెడికల్ మరియు ఇన్ అండ్ అవుట్ పేషెంట్లను చూడటం జరుగుతూంది

జిల్లాలో వైద్యసౌకర్యాలు

ములుగులో దాదాపుఒకసంవత్సరం నుండి డాక్టర్ లేరు ప్రస్తుతంటూరింగ్ మెడికల్ ఆఫీసర్ కొద్ది రోజులనుండి దవాఖానాలో పనిచేయుచున్నారట వెనుకబడిన యీ ప్రాంతంలో ఒక సంవత్సరం నుండి డాక్టర్ లేకపోవటంవల్ల ప్రజలు చాలా బాధపడుతున్నారు

వర్ధన్నపేటలో కూడా రెండు మాసాలనుండి డాక్టర్ లేరు అక్కడ రెండు బ్రెయినింగు కేంద్రములు కూడా యీతని పర్యవేక్షణలో నడువనున్నవి కాని అసలే డాక్టర్ లేని కారణంగా ఆ కేంద్రములు సరిగా పని చేయటం లేదని తెలుస్తున్నది

అటులనే మహబూబాబాద్, జనగాం, నర్సంపేట, చేరియాల పరభాగ ప్రాంతాలలో గల వైద్యశాలలలో ఒకటుంటే మరొకటిలేక చాలా బాధపడుతున్నారని తెల్పబడింది యీవిషయంలో మా ప్రతినిధితో మాట్లాడుతూ ఒక జిల్లా వైద్యశాఖాధికారి ఆంధ్రరాష్ట్రంలో డాక్టర్ల కొరతయున్న కారణంగా ప్రభుత్వం తొందరలో ఖాళీలను భర్తీ చేయలేక పోతున్నదని తెల్పినారు

నర్సింగ్ స్కూల్ మార్పు

నర్సింగ్ స్టాఫ్ కూడా యీజిల్లాలో చెప్పుకోతగినంతగా లేనికారణం వలన రాజమండ్రిలో ఉన్న నర్సింగ్ స్కూలును వరంగల్లుకు మార్చుటానికి ప్రభుత్వం నిర్ణయించినట్లుకూడా తెలిసినారు, యీ విషయంలో అన్ని ప్రయత్నాలు పూర్తి చేయబడినవని కూడా తెల్పుతూ నవంబరు నెల నుండి స్కూలు ప్రారంభం కాగలదని అన్నారు

తెలంగాణా ప్రాంతంలో ప్రభుత్వ వైద్య సౌకర్యమును పటిష్ఠం చేయటానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెంటనే మహాత్మాగాంధి మెమోరియల్ హాస్పిటల్‌లో ఒకసర్జన్‌ను సూపరింటెండెంటుగా నియమించాలనీ, ఖాళీ అయిన స్థానాలను భర్తీ చేయాలనీ, స్త్రీ వ్యాధులకు సంబంధించినంత వరకు ఆ వ్యాధులలో అనుభవం కలిగిన స్త్రీ సర్జన్‌ను కూడా నియమించాలనీ, ప్రతి విభాగంలో నిపుణులయిన డాక్టర్లను ఏర్పాటుచేయాలనీ, మందులు మొదలగు ఇంజక్షన్లు సప్లయిచేయాలనివిజ్ఞులు ప్రభుత్వానికి సాదరంగా విజ్ఞప్తిచేస్తూ యున్నారు

ఇక ప్రజల విరాళం మెడికల్ కాలేజిస్థాపన విషయంలో చేతనయినంత చేయుటకు సిద్ధంగా యున్నారనీ కొందరలో అధికార అనధికారులతో కూడిన ఒక కమిటీ యేర్పాటు చేయబడనున్నదని తెలుస్తున్నది కావున ప్రభుత్వం వెంటనే ఈ విషయంలో తగినంత శ్రద్ధ గైకొని వైద్య ఆరోగ్యములు బాగుపరచుటకు చర్యలు గైకొనాలని కోరబడుతున్నది

వైద్యకళాశాలల విస్తరణ

కేంద్రప్రభుత్వ సహాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11
ఇప్పుడున్న కొన్ని మెడికల్ కాలేజీల విస్తరణకు 1957-58 సంవత్సర కాలంలోరు 23,24 761వరకు కేంద్రం సహాయం చేసినట్లు తెలుస్తున్నది అదే సమయంలో కొత్త మెడికల్ కళాశాల స్థాపనకు రు 61,89 461 మంజూరయింది

కేంద్ర సహాయంవలన లాభము పొందగలసంస్థలు మధురై, మైసూరు, ఆగ్రా, గుంటూరు, దిబ్రుగర్, గ్వాలియర్, ఇందోర్, జైపూర్‌లలోనున్న వైద్యకళాశాలలు

కేంద్ర సహాయంతో నెలకొల్పబడనున్న లేక నెలకొల్పబడిన నూతన వైద్యకళాశాలలు కర్నూలు, కాన్పూరు, రాంచి, జామ్నగర్, భోపాల్, జలంధర్, హల్లి, కాలికోట్‌లోనివి

హనుమంతరావు కమిటీ సిఫార్సులు

త్వరలో ప్రభుత్వం తగుచర్యల్ని గైకొంటుందని ముఖ్యమంత్రి

హైద్రాబాద్, ఏప్రిల్ 11
ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు శ్రీ జి సంజీవరెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీ ఎం ఏ రషీద్ నిన్న ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిని కలిసి కార్మికుల్ని యెదుర్కొంటున్న సమస్యల్ని వివరించారు

హనుమంతరావు కమిటి నివేదిక సందర్భంగా ప్రభుత్వం తగుచర్యల్ని గైకొనగలదనీ, సిర్పూరు పేపర్ మిల్స్‌తో సిర్ సిల్కు ఫ్యాక్టరీ విలీనీకరణఫలితంగా ఎవరి ఉద్యోగ పరిస్థితులకూ నష్టం కలుగదనీ ముఖ్యమంత్రి హామీ యిచ్చారు.

కాల్‌గాజువర్కుసను తిరిగి తెరిచే విషయమై సంప్రతింపులు జరుగుచున్నవని ముఖ్యమంత్రి అన్నారు. ఆల్విన్స్‌లోని పేరుచిలువను తగ్గించడం వలన పనివారికి ఏమీ నష్టంకలుగదని ముఖ్యమంత్రి అన్నారు.

సుల్తాన్‌బజార్ కాంగ్రెసు వారుల సమావేశం

హైద్రాబాద్, ఏప్రిల్ 11
సుల్తాన్‌బజార్ నియోజకవర్గములోని దక్షిణభాగ కాచిగూడ, లింగంపల్లి, నారాయణగూడలకు చెందిన పౌరులు, కాంగ్రెస్ మునిసిపల్ కౌన్సిలర్లు, మండలి కాంగ్రెసు కమిటీల సభ్యుల సమావేశం ఏప్రిల్ 18 వ తేదీ రాత్రి 8 గంటలకు కాచిగూడలోని సింధీలిల్డర్లలోని కాచిహాలులో జరుగును పండిట్ వినాయక్ రావు విద్యాలంకార్, పి సి సి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి, శ్రీ వాసుదేవ నాయక్ ప్రసంగిస్తారు.

మద్యనిషేధానికి ప్రజా సహకారం అత్యవసరం

భూసంస్కరణల్ని అమలు జరపడం అవసరమని గవర్నర్ సచార్ వివరణ

భీమవరం, ఏప్రిల్ 11
ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ మొన్న యిక్కడ విలేఖరులతో ముచ్చటిస్తూ ప్రజా సహకారం లేక మద్యనిషేధం విఫలమైనదనీ, ఈవిషయం తనకు తెలిసినా, దానిని కఠినంగా అమలుజరపడమే మంచిదంటానని అన్నారు. మద్యనిషేధం కచ్చితంగా అమలుజరగడానికి ప్రజా సహకారం అవసరం

భూసంస్కరణల విషయాన్ని విస్తృతంచేసి సోషలిస్టు వ్యవస్థ సమాజ నిర్మాణానికి అనుగుణంగా అమలు జరుపబడాలన్నారు

కొల్లేరు ప్రాంతంలోని సర్వేగాని భూములకు రెండోపంటకు నీరు సరఫరాచేసే విషయమై కొల్లేరు రైతుల ప్రతినిధివర్గం గవర్నర్‌ను కలవీ మెమోరాండమును సమర్పించినది, గవర్నర్ యింకా మహిళా సంఘం నర్సాపురం కార్ ఆసోసియేషన్ మున్నగువాటికి ఇంటర్వ్యూ లిచ్చారు.

గవర్నరుకు భీమవరంశ్రీరామకృష్ణ ప్రకృతి ఆశ్రమం స్వాగత పత్రాన్ని సమర్పించినది

అతర్వాత గవర్నర్ బృందంఏలూరుకు బయలుదేరి వెళ్ళిపోయింది

అసెంబ్లీ సభ్యత్వానికి శ్రీ గోపాలరెడ్డి రాజీనామా - యివ్వాలి

శ్రీ రత్నసభాపతి అభ్యర్థన

హైద్రాబాద్, ఏప్రిల్ 11
శాసనసభలోనిసోషలిస్టుపక్షనాయకుడు శ్రీరత్నసభాపతి ఒక ప్రకటన చేస్తూ కేంద్రమంత్రిగా నియమించబడిన శ్రీ జి జి వాడ గోపాలరెడ్డి రాష్ట్రశాసనసభకు రాజీనామాయివ్వడంలో జాప్యం జరుగుచున్నదని విమర్శించారు. కేంద్రంలో మంత్రిఅయిన తరువాత ఆయన రాష్ట్ర శాసనసభా సభ్యుడుగా ఉండలేరు ఎగువసభకు ఎన్నికలు జరగనున్నవి గనుక ఆత్మకూరు నియోజకవర్గం ప్రతినిధి కూడ అన్నిస్థలంలో పాల్గొన్నారు. గోపాలరెడ్డిగారు ఆనియోజకవర్గ ప్రతినిధిగా ఓటుచేయగోరితే అదిరాజ్యాంగవిరుద్ధమౌతుంది.

కొండలు పేల్చి కాలువ నిర్మాణం

మాస్కో, ఏప్రిల్ 11
స్వేర్డ్‌లోవస్క్ ప్రాంతంలో 1160 మీటర్ల పొడవు, 58 మీటర్ల వెడల్పు, 25 మీటర్ల లోతుగల ఒక కాలువ కొండలనుపేల్చి నిర్మించబడింది ఇంత పెద్ద పేలుడు యిటువంటి పనులకు యిదివరకు జరగలేదు, సుమారు 750,000 ఘన మీటర్ల కొండ పేల్చబడింది ఆ ప్రదేశంలో సుమారు 5 ఫర్లాంగుల వెడల్పున పొగ, మన్ను పైకి లేచాయి ఈ కాలువ ఒక కొండల పోటి గుండా వెళుతుంది ఈ ప్రాంతంలోగల ఒక ఇనుము గనిలోకి చొచ్చుకుపోతున్న కొలాంగా వర్షపు నదీ జలాల ప్రవాహమార్గాన్ని మార్చడానికి యీ కాలువ నిర్మించబడింది. (టాస్)

సమాజాభివృద్ధి కార్యక్రమాలు

విదేశీయులకు శిక్షణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11
సమాజాభివృద్ధి కార్యక్రమాల నిర్వహణను పరిశీలించడానికి వైదేశాలమండి ముఖ్యంగా ఆసియా దేశాలమండి విదేశీయులు ఏటేటా ఇండియాకు అధిక సంఖ్యాకంగా వస్తున్నారు

1957-58 లో సమాజాభివృద్ధి మంత్రిత్వశాఖవారు 58 మంది విదేశీయులకు సమాజాభివృద్ధి కార్యక్రమాల నిర్వహణను పరిశీలించడానికి అవకాశాలు కల్పించారు ఈ విదేశీయులలో ప్రభుత్వోద్యోగులే అధికంగా ఉన్నారు

ఇరాన్‌నుండి 16 మంది ఇరాక్ నుండి 12 మంది, అఫ్ఘనిస్తాన్‌నుండి 8 మంది, ఫిలిప్పీన్లనుండి 7 గురూ, థాయ్‌లాండ్ నుండి ముగ్గురు, పాకిస్తాన్, ఈజిప్టు లైబీరియా, గ్రీసు, న్యూజీలాండ్ల నుండి చెరి ఒకరు వచ్చారు. ఆసియా దూరప్రాచ్య ఆర్థిక సంస్థ విభాగంవారు ఒక ప్రతినిధిని పంపించారు

ఈ విదేశీయులలో కొందరు ఇండియాలో వారంరోజులు మాత్రమే ఉండగా మరికొందరు ఏడాదివైగా ఉన్నారు వారిలో కొందరు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న సమాజాభివృద్ధి కార్యక్రమ శిక్షణ కేంద్రాలలో తర్ఫీదుకూడా పొందారు

రైల్వే వారోత్సవాలు

సెంట్రల్ రైల్వే డివిజన్‌లో వారంరోజుల కార్యక్రమ వివరాలు

సికింద్రాబాద్ ఏప్రిల్ 11
నిన్న ప్రారంభమైన రైల్వే వారోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేయబడినఆర్టుక్రాఫ్ట్స్ ప్రదర్శనకు నిన్న సాయింత్రం సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంటు రఫీహైదరీ ఆర్ ఆర్ సి పెవిలియన్‌వద్ద ప్రారంభోత్సవంచేశారు

సికింద్రాబాద్ డివిజన్ నిర్వహిస్తున్న రైల్వేవారోత్సవము కూడా ఏప్రిల్ 16 న పూర్తవుతుంది. దేశమంతటా ఏటా జరిగే ఈవారోత్సవాలు రైల్వేపనివారిసమావేశాలకూ రైల్వేలు పనిచేసే పద్ధతిపై ప్రజల దృష్టిని ఆకర్షించడానికి ఉద్దేశించబడినవి

ఈ ప్రదర్శనంలోని వస్తువులన్నిటిని స్థానిక డివిజన్ పనివారు తయారుచేశారు ఏప్రిల్ 16 వ తేదీ వరకూ యిది తెరవబడి ఉంటుంది

ఎగ్జిబిషన్ సంఘ అధ్యక్షుడు శ్రీ నటరాజన్ తదితరులు శ్రీంఫీహైదరీకి ఎగ్జిబిషన్ లోని వివిధాంశాలను వివరించి చెప్పారు

నిన్న రాత్రి జనరల్ శ్రీనగేశ్ ఈ సందర్భంలో ఆలిండియా రేడియో హైద్రాబాద్ కేంద్రంనుండి ఒకప్రసంగాన్ని బ్రాడ్‌కాస్టుచేశారు

నేటిసాయింత్రం 5 గంటలకు సికింద్రాబాద్ డి ఎస్ సికింద్రాబాద్ స్టేషన్‌వద్ద ఆపరేటింగ్ బృందాన్ని ఉద్దేశించి ప్రసంగించారు

రేపు సాయింత్రం 6 గంటలకు మంచిర్యాలలో సిమెంటు ఫ్యాక్టరీకి సైడింగ్‌కు రఫీహైదరీ ప్రారంభోత్సవంచేస్తారు

18 వ తేదీ సాయింత్రము 6-30 గంటలకు సికింద్రాబాదులోని బోయిగూడ రైల్వే ఇన్స్టిట్యూటు వద్ద వినోద కార్యక్రమం జరుగును 14 వ తేదీ సాయింత్రము 6-30 గంటలకు ఆర్ ఆర్ సి పెవిలియన్‌వద్ద ప్రదర్శనంలో మంచివస్తువుల్ని తయారుచేసిన వారికి శ్రీమతి హైదరీబహుమతుల్ని పంచుతారు రాత్రి 8-45 కు సికింద్రాబాద్ అసిస్టెంటు పర్సనల్ ఆఫీసర్ శ్రీఎం వెంకటేశ్వరరావు తెలుగులో రైల్వేలపై ప్రసంగాన్ని రేడియో స్టేషన్ నుండి బ్రాడ్‌కాస్టుచేస్తారు 15వ తేదీ రాత్రి 7 50కు ఉర్దూలో శ్రీ కె పి సింగ్ ప్రసంగం బ్రాడ్‌కాస్టుఅవుతుంది

ఏప్రిల్ 16 వ తేదీ బుధవారము వాడు ఉదయం 11 గంటలకు "కర్టసీ ఉద్యమం" సందర్భంగా హైదరాబాద్ స్టేషన్‌లో సికింద్రాబాద్ డి సి ఎస్ రైల్వే ఉద్యోగుల్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు రాత్రి 7-15 గంటలకు సికింద్రాబాద్ రైల్వే ర

తహశీల్ కార్యాలయము జనగామ

F. No. 82/57/B5 Dated 7-4-1958

వాది:- (1) కొల్లేటి నర్సింహ రామయ్య (2) కొల్లేటి శిద్దయ్య సాకిన్ ఖలాపహాపూర్

ప్రతివాది - (1) ముక్కి యాదగిరి, (2) ముక్కి వెంకటయ్య (3) దూపతి మల్లయ్య, (4) దూపతిరామయ్య (5) దూపతి వెంకటరామయ్య (6) గంధేటి శిద్దయ్య (7) వెంకటయ్య వ॥ సోమయ్య (8) గంధేటి చంద్రయ్య (9) గాండ్ల శంకరయ్య (10) మందాలాయిరెడ్డి (11) మందా చంద్రయ్య (12) మందా వెంకటరామయ్య (13) మందా రాజయ్య (14) గంధేటి యాదగిరి (15) వెంకటయ్య (16) రామవరెడ్డి (17) కొల్లేటి సత్యనారాయణ సాకిన్ లింగాలఘణపురం.

విషయము - U/S 19 2) Of H. T. A LAct కాలుకోరుట

ఇందుమూలముగా తెలుపునది ఏమనగా పై కేసు విచారణ గురించి ఈ ఆఫీసులో తేది 26-4-58 రోజు శనివారం గంటలు (2) కు నిర్ణయించబడినది కావున ప్రతివాది నెంబర్లు 4, 5 7, 8, 17 గలవారు స్వయముగా లేక వకీలుద్వారాగాని పైన సూచించిన తేదిన హాజరుఅయ్యి సరియగు సమాధానము చెప్పుకోవలెను లేనిఎడల చట్టప్రకారము తీర్పుజరుగగలదు ఇంతకుపూర్వము ఇంటిఅడ్రసుపై సమన్ తామీలుకానందున పబ్లిక్ పేపరులో ఇవ్వనైనది

తహసీలార్.

నేటిరాత్రి నేటిరాత్రి

వినోదము ఉల్లాసముల గొల్పు ఉత్తమ కథానిక.

అంజలీ పిక్చర్స్:

'సువర్ణసుందరి'

తా॥ అంజలి, నాగేశ్వర్రావు, రాజసులోచన, సూర్యకళ, రేలంగి, వేంకటేశ్వరరావు, గుమ్మడి.

దర్శకత్వం:- వేదాంతం రాఘవయ్య.

నిర్మాత, సంగీతం.- ఆదినారాయణరావు.

సాగర్- హైద్రాబాద్.

నేడు ఆటలు 2-45; 6-0, 9-30 గం॥

(Trupix) ఫ మ్రియా విడుదల.

8 వ సంయుక్త వారము

ఏ.వి.ఎం వారి

భూకైలాస్ (తెలుగు)

కమల్ & అలంకార్

హైదరాబాద్. సికింద్రాబాద్.

లక్ష్మి - వరంగల్.

నేడు 8 ఆటలు 2-30, 6 0, 9-30 గం॥

కర్నాటక విడుదల.

AVM

(Trupix)

4 వ సంయుక్త వారం

రత్నదీప్ పిక్చర్స్ వారి

సాక్షి గోపాల్

తా॥ భారత్‌భూషణ్- మిస్‌నందా- మదన్‌పురి- అచల-

సంగీతము:- చిత్రగుప్త.

రాయల్ & కృష్ణ

హైదరాబాద్. హైదరాబాద్.

నేడు 8 ఆటలు - 3-30, 6-30 మరియు 9-30 గం॥

శ్రీ సినికార్పొరేషన్ రిలీజ్.

(Trupix)

మూడవ ఎక్స్‌ప్లోరర్‌లో అద్భుతమైన రికార్డింగ్ యంత్రం

కాస్మిక్ కిరణాలను గురించి మొదటి ఎక్స్‌ప్లోరర్ ఉపగ్రహం పంపిన సమాచారాలకంటె అయిదింతల సమాచారాన్ని మూడవ ఎక్స్‌ప్లోరర్ పంపగలదని డాక్టర్ విలియం పికరింగ్ అన్నారు ఆయన కాలిఫోర్నియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలూకు జెట్ ప్రొపల్షన్ లేబొరేటరీకి డైరెక్టర్.

మార్చి 26 తేదీన వదలబడిన రెండవ ఎక్స్‌ప్లోరర్ ఉపగ్రహం విఫలమైంది అది అంతరిక్షంలోకి వెళ్ళడం వెళ్ళిందిగాని, జూపిటర్ అని రాకెట్ యొక్క నాలుగవభాగం పనిచేయక పోవడంచేత భూప్రదక్షిణం చేయక క్రిందకు పడిపోయి, వాతావరణం రాపిడికి మండిపోయింది

మొదటి ఎక్స్‌ప్లోరర్‌లో రెండు రేడియో ట్రాన్స్మిటర్లు ఉన్నాయి. ఇవి అస్తమానం భూమిమీదకు కాస్మిక్ కిరణాలను గురించి, ఉల్కాధూళి గురించి లోపల వెలుప లఉన్న టెంపరేచర్లను గురించి సమాచారాలు పంపాయి.

మిగతా ఉపగ్రహాలలోకంటే మూడవ ఎక్స్‌ప్లోరర్‌లో సునిశిత శాస్త్ర పరికరాలున్నాయని డాక్టర్ పికరింగ్ వివరించారు వీటిలో ఒకటి మాగ్నెటిక్ టేప్‌రికార్డర్ ఉపగ్రహ భ్రమణంలో కాస్మిక్ కిరణాల సమాచారమంతా ఈ రికార్డర్ మీదకు ఎక్కుతుంది ఉపగ్రహం ఉత్తరదక్షిణ అమెరికా ఖండాలలోని మినిట్రాక్ స్టేషనుల మీదకు రాగానే, నేల మీద నుంచి, ఉపగ్రహానికి ఒక రేడియో సిగ్నల్ పంపుతారు దానిలో టేపు రికార్డర్ మీద రికార్డు అయిన సమాచారమంతాక్రిందకు సిగ్నల్‌లద్వారా పంపబడుతుంది. ఇదంతా అయిదు సెకండులలో జరిగిపోతుంది అంటే ఈ ఉపగ్రహం రెండు గంటలసేపు భూప్రదక్షిణచేస్తూ సేకరించిన సమాచారాన్నంతనూ అయిదు సెకండులలో అందజేస్తుంది

టేప్ రికార్డర్‌లో సుమారు 55అంగుళాల మాగ్నెటిక్ టేపు ఉంటుంది కాస్మిక్ కిరణాల సమాచారం ఈ టేపుమీదకు ఎక్కుతూ ఉంటుంది రెండుగంటల పదిహేను నిమిషాల భూప్రదక్షిణలో సేకరించిన సమాచారాన్ని రికార్డు చేయడానికి చాలినంత టేపు ఇది అయితే నేలమీది మిని ట్రాక్ రేడియో స్టేషనులనుంచి ఉపగ్రహంలోకి ఒకప్రత్యేకమైన రేడియో సిగ్నల్ పంపగానే, ఈ సమాచారమంతా అయిదు సెకండుల కాలంలో క్రిందకు వచ్చేస్తుంది

నేలమీది రేడియో స్టేషనులు ఈ సమాచారాన్ని ఒక యంత్రంద్వారా గ్రహిస్తాయి ఆ యంత్రంలో వుండే ఫిల్టర్లు సమాచారంలోని అనవసర శబ్దాల్ని తీసివేస్తాయి. కావలసిన సమాచారాన్ని మాత్రం ఆసిలోస్కోప్ అనే యంత్రంలో గీతలరూపములో చూపుతుంది.

కాస్మిక్ కిరణాలను గురించి నూటికి నూరుపాళ్లు సంపూర్ణ సమాచారాన్ని సేకరించేటందుకు ఈ టేపు రికార్డరు యంత్రాన్ని మూడవ ఎక్స్‌ప్లోరర్‌లో అమర్చవలసిందని డాక్టర్ జేమ్స్ వాన్ అల్లెన్, భూభౌతిక సంవత్సర కార్యవర్గం వారికి సూచించారు ఆయన అయోవా యూనివర్సిటీలో ఫిజిక్స్ డిపార్టుమెంటుకు ప్రధానాధికారి

ఆయనచేసిన సూచనల ప్రకారం ఈ టేపు రికార్డరు యంత్రాన్ని నిర్మించడానికి సాయపడిన జార్జి లుడ్విగ్ (జెట్ ప్రొపల్షన్ లేబొరేటరీలో ఇంజనీరు) ఇలా అన్నారు

"అంతరిక్షంలో కాస్మిక్ కిరణాలు ఏ విధంగా, ఎంత దట్టంగా ఉన్నవో తొలి సమాచారాలను తెలుసుకోడానికి మొదటి ఎక్స్‌ప్లోరర్ ఉపగ్రహం ఉద్దేశించబడింది అవి తెలిశాయి గనుక, మూడవ ఎక్స్‌ప్లోరర్ ఆ సమాచారాన్ని ఇంకా ఎక్కువ విపులంగా తెల్పగలదు"

టేపు రికార్డరు యంత్రం, హైపవర్ రేడియో ట్రాన్స్మిటర్ యంత్రం ఒక తొడుగులో బిగించబడ్డాయని ఆయన చెప్పారు ఈ రేడియో యంత్రం శక్తి 60 మిల్లివాట్ల (వాట్‌లో వెయ్యో వంతును మిల్లివాట్ అంటారు)

మొదటి ఎక్స్‌ప్లోరర్‌లో ఉన్న రేడియో రెండు వారాలు మాత్రమే పని చేసింది అది భూ ప్రదక్షిణ చేస్తున్నంతసేపూ రేడియో సమాచారాన్ను పంపుతూనే వుండడంచేత, ఇంత తక్కువకాలం పనిచేసింది అది సముద్రాలమీదుగా వెడుతున్నప్పుడు పంపిన సమాచారమంతా వృథా అన్నమాట

కాని, మూడవ ఉపగ్రహంలోని రేడియో యంత్రం అలాగకాదు, నేల మీదినుంచి దానిలోనికి సిగ్నల్ ను పంపినప్పుడు మాత్రమే అది పనిచేస్తుంది చేపు రికార్డరు యంత్రం సేకరించిన సమాచారాన్ని అది అప్పుడే పంపుతుంది ఈ విధంగా, రేడియో యంత్రంలోని బ్యాటరీలు అవసరమైనప్పుడు మాత్రమే పనిచేస్తాయి గనుక, ఈయంత్రం సుమారు రెండు నెలలు పనిచేస్తుంది

మూడవ ఉపగ్రహంలోని ఈ హైపవర్ రేడియో యంత్రం కాస్మిక్ కిరణాల సమాచారాన్ని మాత్రమే పంపుతుంది పోతే లోపవర్ రేడియో యంత్రం ఉపగ్రహం లోపల వెలుపల ఉన్న టెంపరేచర్లను గురించి, అణుధూళికాకిడి గురించి, కాస్మిక్ కిరణాల సంఖ్యను గురించి, అస్తమానం సమాచారాన్ని పంపుతూ ఉంటుంది ఇది సుమారు రెండు నెలలు పనిచేస్తుంది

మూడవ ఎక్స్‌ప్లోరర్‌లోని హైపవర్ రేడియో యంత్రంలోని మరొక విశేషమేమిటంటే, దానినుంచి వచ్చే సిగ్నల్‌లను బట్టి అది ఏ మైలులో ఏ ప్రాంతంలో ఉన్నదో తెలుసుకోవచ్చు

టేపు రికార్డరు యంత్రంలోని మాగ్నటిక్ టేపు అతిమెల్లగా జరుగుతుంది అంగుళాన్ని వెయ్యి భాగాలు చేస్తే సెకండుకు అయిదు భాగాల చొప్పున తిరుగుతుంది టేపుమీద రికార్డుఅయిన సమాచారం నేలమీదకు పంపడం అయిపోగానే, ఒక యంత్రభాగం ఈ టేపు మీది సమాచారాన్ని శుభ్రంగా తుడిచివేసి మళ్ళా రికార్డు చేయడానికి సిద్ధపడుతూ వుంటుంది ఈ విధంగా అదే టేపు మళ్ళా మళ్ళా ఉపయోగపడుతూ వుంటుంది

కాస్మిక్ కిరణాలను గురించి మూడవ ఎక్స్‌ప్లోరర్ ఉపగ్రహం సంపూర్ణ సమాచారాలను తెల్పుతుంది గనుక, భూమి యొక్క అయస్కాంత రంగాలను గురించి నూతన శాస్త్ర విషయాలు తెలుస్తాయని భావిస్తున్నారు

కాన్సర్, హృద్రోగాలకు నూతన ఔషధాలు

వాషింగ్టన్, ఏప్రిల్ 11

భయంకర వ్యాధులయిన కేన్సర్, హృద్రోగాలనునిర్మూలించేనూతనఔషధాలనుఅమెరికన్ వైద్యపరిశోధకులు కొందరు కనిపెట్టారు

కేన్సర్ కణాలు పెరగకుండా ఆపగల శక్తిమంతమైన రసాయనిక పదార్థాన్ని విస్కాన్సిన్ రాష్ట్రంలో మాడిసన్ నగరానికి చెందిన శాస్త్రవేత్తలు కనిపెట్టారు కేన్సర్ కణాలను సమూలంగా నాశనంచేసే ఔషధం కొరకు జరిగే పరిశోధనలో ఇది అత్యంత గణనీయమయిన విషయమని వారు అన్నారు

ప్లోంస్ కేన్సర్ కణాలు పెరిగేటందుకు వినియోగపడే శరీర పదార్థం-ఈ రెండూ సమ్మిళితం చేసిన ఆ ఔషధానికి "పైప్-ఫ్లోరో రాసిల్" అని పేరు పెట్టారు అది కణాలను పెరగకుండా అరికట్టుతుంది

సార్డయిన్‌లనుంచి తయారు చేసిన అతికిడానిక్ ఆసిడ్ హృద్రోగాలనూ, శిరస్సులో (మస్తిష్కపు) అంతర్రక్తస్రావాన్ని నయంచేయ వచ్చని హార్వర్డు విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ ఫ్రెడరిక్ స్టేట్ అన్నారు రక్తనాళాలలో కొలెస్టెరల్ అనే కొవ్వుపదార్థం పేరుకోకుండా ఈ ఆమ్లము ఆపివెయ్యగలదు సాధారణముగా ప్రవహించే రక్తం వేగాన్ని తగ్గిస్తుంది, లేదా రక్తనాళాలు పూర్తిగా మూసుకొని పోవటం అ కొవ్వు పదార్థాలు పేరుకొనటం వల్ల అడుగుతుందని అనేకమందిఅభిప్రాయపడ్డారు

మాస్కోకు కృశ్చేవ్ తిరిగి రాక

లండన్, ఏప్రిల్ 11

సోవియట్ ప్రధానికి శ్రీకృశ్చేవ్ హంగరీలో 8 రోజుల పర్యటనను ముగించుకొని బుడాపెస్టునుండి విమానంలో నిన్న మాస్కోకుతిరిగివచ్చారు

గత రాత్రి ఆయన గౌరవార్థం లెనిన్ స్టేడియంలో బ్రహ్మాండమైన బహిరంగసభ జరిగింది. ప్రెసిడెంట్ వొరోషిలోవ్, మాజీ ప్రధాని బుల్గానిన్ కూడ హాజరైనారు

తెలంగాణ మహాసభవారు

నేటి సాయింత్రం 6-30 గంటలకు సుల్తాన్‌బజార్‌లోని హనుమన్‌గంజిలో ఒక బహిరంగసభను ఏర్పాటు చేస్తున్నారు పన్నుల పెరుగుదల, పాయ్ కమిటీ, విశ్వవిద్యాలయ బిల్లు మున్నగు అంశాలపై చాలమంది ప్రసంగిస్తారు

రేడియో

హైద్రాబాద్

ఆదివారం ఏప్రిల్ 18

405 4 మీటర్లు (40 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్ (క), కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 భక్తి మకరంద్ (క), 7-45 క-వా, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 "అమరవాణి", 8-45 లలితగీత సంగీతం (క), సంస్కృతకార్యక్రమము (విజయవాడ నుండి రిలే), 9-00 కార్యక్రమము (ఉర్దూ) 9-45 నేటివినోద కార్యక్రమము అపరాధం నాటిక రచన; ఎం వీరరాఘవరావు, 10-15 వ్యవసాయిక వ్యాగతి నివేదిక 10-20 గీతావళి (క), 10-30 ఐ చెల్లాయి వీణ 11-00లీలాకూం ఖానే, 12-00 వ్యవసార సమాప్తి

మ॥ 12-30 చిత్రజగత్ (క), 12-50 మ-వా, 1-00 మరాటి కార్యక్రమం 1-50 తె-వా, 2-00 సుగమసంగీత్ (క) 2-10 ఉ-వా, 2-30 బాల వినోదము, 3-00 ప్రసార సమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసీమ భక్తకబీర్ హరికథా కాలక్షేపం ప్రయాగ సంగమేశ్వరశాస్త్రి, వ్యాకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామసీమ భక్త కబీర్ హరికథా కాలక్షేపం, 7-30 లీలా కయూమ్ ఖానే హిందూస్థానీ గాత్రసంగీతం, 8-50 ఢిల్లీనుండి రిలే 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 రసమయి తెనుగుపై ప్రాకృతభాషా ప్రభావం ప్రసంగము (విజయవాడ నుండి రిలే), 8-45 గీతావళి (ఎ-క), ఐ చెల్లాయి వీణ, 10-30 ప్రసార సమాప్తి

విజయవాడ

357 1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం (ఎ క), 6-35 ప్రసార తరంగిణి 6-40 భక్తి రంజని (ఎ క), 7-00 తె-వా, 7-15 టి, బృంద, టి ముక్త (ఎ క), 7-45 సంగీతశిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 అమరవాణిసంస్కృత కార్యక్రమము వేదపఠనము స్వీయ కవిత, 8-45 ప్రసార సమాప్తి

మ॥ 1-00 ఎ.ఐ.ఆర్ వాద్య బృందం, 1-30 శాస్త్రీయసంగీత్ (ఎ క) 1 40 హిం-వా, 1-50 తె-వా, 2-00 సుగమ్ సంగీత్ (ఎ క), 2-20 బాల వినోదం (హైదరాబాద్‌నుండి రిలే), 3-00 ప్రసార సమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము భక్త కబీర్ హరికథా కాలక్షేపం ప్రయాగ సంగమేశ్వరశాస్త్రి ప్రకటనలు,ధరలు, వాతావరణము, 7-00తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, భక్త కబీర్, హరికథాకాలక్షేపము, 7-30 ఉభయకుశలోపరి-ప్రోతలఉత్తరాలకు జవాబులు, 7-45 సుగమ్ సంగీత్ కె కె బాషా, 8-00 నిరాల వెంకటేశ్వర్లు, 8-30 ఢిల్లీనుండి రిలే, 9-00 అం-వా,9-15 లాగ్‌రంగ్ - వివిధ భారతి కార్యక్రమము (రిలే), 9-30 రసమయి తెనుగుపై ప్రాకృతభాషా ప్రభావము ప్రసంగము 9 45 శాస్త్రీయ సంగీతం (క), 10-00 చీరాల వెంకటేశ్వర్లు, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

శ్రీ జె వి. పర్యటన

హైద్రాబాద్, ఏప్రిల్ 11

నీటిపారుదల, విద్యుచ్ఛక్తిశాఖల మంత్రి శ్రీజె వి నర్సింగరావు ఏప్రిల్ 6వ తేదీన ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగరం జిల్లాల పర్యటనకు బయలుదేరివెళ్ళి మొన్ననే తిరిగి వచ్చారు

ఏప్రిల్ 6న మంత్రి సోన్, మంజలపూర్, దిల్వర్‌పూర్, నర్సాపూర్, ముధోల్ (ఆదిలాబాద్‌జిల్లా)లలో విద్యుచ్ఛక్తికి ప్రారంభోత్సవంచేశారు

ఏప్రిల్ 7న మంత్రి నిజాంసాగర్ వద్ద చీఫ్ ఇంజనీర్లు, సూపరింటెండింగ్ ఇంజనీర్ల సమావేశాన్ని ప్రారంభించారు

ఏప్రిల్ 8వ మంత్రి కరీంనగరం జిల్లా కొలనూరు పోతన్నపల్లెలో విద్యుచ్ఛక్తికి ప్రారంభోత్సవంచేశారు

కోస్తా బియ్యానికి వివిధ రాష్ట్రాలలో డిమాండ్

కాకినాడ, ఏప్రిల్ 11

హైదరాబాదు, మైసూరు, కేరళ రాష్ట్రాలలో కోస్తా జిల్లాల బియ్యానికై డిమాండ్ కాలఉంది ఇది స్థానిక ఉపయోగానికేగాక బొంబాయి రాష్ట్రం గోవాలకు దొంగ రవాణా చేయడానికి కూడా వినియోగించబడుతుందట ఈ ప్రాంతాల ప్రయివేటు వ్యాపారులు హైద్రాబాద్‌లో శాఖల్ని నెలకొల్పారు కూడ

కేంద్రఆహార,వ్యవసాయమంత్రాంగపు ప్రతినిధులు న్ని ప్రదేశాలలో నిల్వల్ని ఏర్పాటుచేస్తున్నారు

కాకినాడ నుండి మార్చి నెలలో ప్రభుత్వంచే హైదరాబాద్ ప్రాంతానికి 170 వ్యాగెన్ల బియ్యం రవాణాచేయబడినవి ఈ నెలలో యింతవరకూ హైదరాబాదుకు 8, కాండూరుకు 2, వరంగల్‌కు, యాద్గిరికి 3 వేగన్లు రవాణా చేయబడినవి

మంచిరకం బియ్యం బంగారు తీగల్ని దక్షిణ తోనేకు నెలుపలకు ఎగుమతి చేయడానికి ప్రయివేట్ వ్యాపారులకు పర్మిట్లు యివ్వబడుతాయని తెలుస్తున్నది

ఈ బియ్యం రెండో వంట మేజాన్‌లలో వస్తాయి బస్తాబియ్యం ధర రు 40 వరకూ ఉంటుంది

ప్రయివేటువ్యాపారులుతమవారంలో అక్కుళ్ళు ముడి బియాన్ని బస్తా రు 85-75 చొప్పున మద్రాసు ప్రాంతానికి రు 86-50 చొప్పున మంగుళూరు నగరానికి ఎగుమతిచేశారు

ఇంజనీరింగ్ వర్క్‌షాపు

ఇక్కడ ఇంజనీరింగ్ వర్క్‌షాపును నెలకొల్పడానికి 1957-58 సంవత్సరానికి రు. 67,000 మంజూరయినట్లు అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది దీనికై మునిసిపల్ ఆవరణలోని జిల్లా బోర్డు భూమి 8 ఎకరాలు సంపాదించబడింది

ఈ వర్క్‌షాపు నూనె యింజన్లు పంపులు, ఆటో మోబైల్స్ మరమ్మత్తులను కొనసాగిస్తూ చిన్న చిన్న వ్యవసాయ, పారిశ్రామిక పరికరాల్ని ఉత్పత్తిచేస్తూ సర్వీసు స్టేషన్‌గా ఉంటుంది

ఈ పథకం వెంటనే అమలుజరపబడితే నిపుణతగల వారికేగాక, నిరుద్యోగులు తిరుగుతున్నవారికి కూడ యిది తోడ్పడగలదు

విమానాశ్రయ భూములు

స్థానిక విమానాశ్రయానికి సమీపంగానున్న 208 ఎకరాల భూమి మాత్రమే దీర్ఘకాలిక కౌలుక్రింద ఆహార పంటల సేద్యానికి లభిస్తుందని తెలుస్తున్నది ఈ సందర్భంలో మిలటరీ ఎస్టేట్స్ ఆఫీసర్ (మద్రాసు) రెవిన్యూ శాఖను సంప్రతించారు

మాజీ సైనికులు, భూములులేని విద్యావంతులు మున్నగువారు సహకార పద్ధతిపై సేద్యం చేయడం సమంజసంగా ఉండగలదని భావించబడుతున్నది ఈ విషయమై సహకార సంఘాన్ని రిజిష్టరుచేయించి అధికారులకు విజ్ఞప్తి చేయడానికి ప్రయత్నాలు జరుగుచున్నవి. ఈ భూముల్ని సద్వినియోగంచేసి అధికాహారోత్పత్తి సాధనలో తోడ్పడడానికి శ్రీజూపూడి పురుషోత్తం శ్రీ కె వి సాంబశివరావు ప్రభృతులు అవిరళ కృషి జరుపుతున్నారు

పిప్పరలో పశు చికిత్సా కేంద్రం

పిప్పర గణపవరం ఎన్ ఇ ఎస్ బ్లాకులో ఉన్నందున, ఆ బ్లాకు పశువైద్యుడు పిప్పర అవసరాల్ని కూడ తీర్చగలడు గనుక అక్కడప్రత్యేకంగా పశు వైద్య చికిత్సా కేంద్రం అవసరం లేదని అధికారులకు విన్నవించడం జరిగింది

వరకట్ననిషేధం

రాజ్యసభకు అనధికార తీర్మానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

వరకట్న విధానం చట్ట విరుద్ధమని ప్రకటించి ఈ విషయమై ఒక శాసనాన్ని చేయాలని ప్రభుత్వాన్ని కోరే శ్రీమతి అమ్ము స్వామినాథన్ తీర్మానానికి రాజ్యసభ అనధికార తీర్మానాల బ్యాలట్‌లో రెండో స్థానం వచ్చింది

ప్రథమ స్థానంవచ్చిన తీర్మానం భారతదేశంలో కొరడాదెబ్బలనునిషేధించాలని కోరుతున్నది దీనిని ప్రథ్వీరాజ్‌కపూర్ ప్రతిపాదిస్తారు ఈతీర్మానంపై ఏప్రిల్ 25 వ తేదీన చర్చ జరుగుతుంది

నవ్యసాహితీ సమితి

హైద్రాబాద్, ఏప్రిల్ 11

నవ్యసాహితీ సమితి 1958 సంవత్సరపు ఎన్నికలు మే 4 వ తారీఖున వేమనాంధ్రభాషా నిలయములోజరుగును ప్రతిపాదన పత్రములు పంపుటకు ఆఖరితేది ఏప్రిల్ 25 29 వతేదీలోపుగా ఉపసంహరణలు జరుగవలయును ప్రతిపాదన పత్రములుసమితి కార్యాలయము (బోయిగుడ) నుంచి పొందవచ్చును

హోమియోపతి స్థాపకుని జన్మదినోత్సవం

హైద్రాబాద్, ఏప్రిల్ 11

ఆంధ్రప్రదేశ్ హోమియోపతి సంఘ యాజమాన్యంలో హోమియోపతి వైద్య విధానాన్ని కనిపెట్టిన హానిమన్ 203 వ జన్మదినోత్సవం ఏప్రిల్ 18 వ తేదీ సాయింత్రం 6 గంటలకు హనుమాన్ టెక్డీలోని థియొసాఫికల్ హాలులో జరుగుతుంది స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు అధ్యక్షత వహిస్తారు. డా॥ న్యూరున్, డా॥ ఎన్ ఎం జయసూర్య,శ్రీటి శేషాచారిప్రసంగిస్తారు

గుమాస్తా నిరాహారదీక్ష విరమణ

హైద్రాబాద్, ఏప్రిల్ 11

విజయనగరం ఎలక్ట్రిసిటీశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయంలో పనిచేసే వీనా సోమనాథం అనే గుమస్తా ఏప్రిల్ 6 వ తేదీన నిరాహారదీక్షను ప్రారంభించి తన యిబ్బందులను విచారిస్తామని సూపరింటెండింగ్ ఇంజనీరు హామీయివ్వగా ఏప్రిల్ 8వ తేదీ సాయంత్రందీక్షను విరమించుకున్నాడు

ఈ గుమస్తాపై కొన్ని ఆరోపణలు రేయబడినవనీ అతనికి మార్చినెలజీతం చెల్లించబడలేదనీ తెలుస్తున్నది మార్చి నెల జీతం అతనికి చెల్లించండింది.

ప్రకటన

మున్‌సిఫ్ మ్యాజిస్ట్రేట్‌కోర్టు జగిత్యాల

శ్రీ మహమ్మదు ఇస్తిఖార్ అహమ్మదు బి ఎ ఎల్ ఎల్. బి.

మున్‌సిఫ్ మ్యాజిస్ట్రేట్ జగిత్యాల

కేసు నంబరు (11) ఆఫ్ 1958

1

పొనకంటి బుచ్చమ్మ,

వైశ్య - గుగ్గిల లక్ష్మీనర్సయ్య తదితరులు

2, శ్యాన చిన్నలింగము తండ్రి పుల్లయ్య కులం కాపు వయస్సు 80 సం॥ వృత్తి వ్యవసాయం మకాం బతికెపల్లి

3 శ్యాన బుచ్చిలింగము తండ్రి రాజయ్య కులం కాపు వయస్సు 40 సం॥ వృత్తి వ్యవసాయము మకాం బతికెపల్లి.

4 శ్యానరామయ్య తండ్రి రాజయ్య కులం కాపు వయస్సు 35 సం॥ వృత్తి వ్యవసాయము మకాం బతికెపల్లి

5 శ్యాన చిన్నమల్లయ్య తండ్రి లచ్చయ్య కులం కాపు వయస్సు 35 సం॥ వృత్తి వ్యవసాయము మకాం బతికెపల్లి

7 శ్యాన చిన్న గురువయ్య తండ్రి లచ్చయ్య కులం కాపు వయస్సు 28 సం॥ వృత్తి వ్యవసాయము మకాం బతికెపల్లి

8 శ్యాన కొండయ్య తండ్రి లచ్చయ్య కులం కాపు వయస్సు 40 సం॥ వృత్తి వ్యవసాయము మకాం బతికెపల్లి

10 కాటిపాముల రామలింగము తండ్రి పాపయ్య కులం పద్మశాలి వయస్సు 25 సం॥ వృత్తి వ్యవసాయము మకాం బతికెపల్లి కాలూకా జగిత్యాల

పైన పేర్కొన్నవారి జగిత్యాల కాలూకా బతికెపల్లి గ్రామములో గల O & F అస్తుల స్వాధీనము కొఱకుగాను నీపై దావా దాఖలు చేయబడినది కావున నీవు స్వయముగా గాని, ప్లీడరు వ్రాతగాని 24-4-1958 తేది ఉ॥ 11-0 గం॥ కోర్టుకు హాజరుఅయి కేసుకు సంబంధించిన అన్ని ప్రశ్నలకు సమాధానముచెప్పి ఇందుకు నీ పక్షమునకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లను కోర్టులో చూపించవలసినది

ఈ నోటీసులో నుదహరించిన తేదీకి కోర్టులో హాజరు కానియెడల కేసు విచారణ చేసి నీవులేకుండా తీర్పు చెప్పబడును

నా సంతకముతో కోర్టు సీలుతో నోటీసు జారీచేయబడినది

మున్సిఫ్ మ్యాజిస్ట్రేట్

జగిత్యాల

శ్రీ మహమ్మదు ఇస్తిఖార్ అహమ్మదు,

బి. ఎ ఎల్. ఎల్ బి

మున్సిఫ్ జగిత్యాల

నేటిరాత్రి నేటిరాత్రి

గోయల్ వారి

"ఏక్‌సాల్"

తా॥ అశోక్‌కుమార్ - మధుబాల- జానివాకర్.

నిర్మాతదర్శకులు :- దేవేంద్రగోయల్.

సంగీతం:- రవి.

అజంతా - సికింద్రాబాద్.

నేడు 8 ఆటలు: 3-30-6-30-9-30గం॥

(Trupix) శ్రీ సిని కార్పొరేషన్ రిలీజ్.

4 వ సంయుక్త వారం

రేడియన్‌టి మువీస్ వారి

'తీస్రీగల్లి'

తారలు.- శ్యామ, అభిభట్టాచార్య, ప్రేమ్‌అదిబ్, గోప్, పమ్మి.

ప్యాలెస్ మినర్వా

హైద్రాబాద్. సికింద్రాబాద్.

ఆటట సమయములు: 3-30, 6 30, 9-30 గం॥

(Trupix) శ్యామసుందర్ రిలీజ్

17 వ (సోలో) వారం

ఎ. వి. ఎమ్. వారి 'భాభి'

ప్రభాత్ - హైద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-0, 6-15, 9-30 గం॥

(Trupix) కర్నాటక విడుదల

16 వ మహత్తర వారము

ఫిల్మిస్థాన్ వారి

'తుమ్‌సా నహీ దేఖ్'

తా॥ పద్మినికపూర్, అమితా, బి. యం. వ్యాస్.

సంగీతం.- ఓ. పి. నయ్యర్.

దిల్‌షాద్- హైద్రాబాద్.

నేడు 3 ఆటలు, 3-30; 6 30, 9-30 గం॥

దీపక్ - లాతూర్ - 3 వ వారం

(Cima) ఫిల్మిస్థాన్ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్.

ఎదురుచూడండి. ఎదురుచూడండి.

జ్యూపిటర్ వారి

ఉత్తమ ఇల్లాలు

(తెలుగు)



తా॥ సావిత్రి- జి వరలక్ష్మి- గణేశన్.

జంటనగరములలో

మీ అభిమాన థియేటర్లయందు

రాజశ్రీ రిలీజ్.

(CIMA)

నాణ్యమైన 8 వ సంయుక్త వారము

గేవాకలర్ దృశ్యములతో, అనేక ట్రిక్ సీనులతో, మనోరంజకముగా తయారైన భక్తిదాయకమైనచిత్రం

బసంత్ పిక్చర్సు వారి

శ్రీరామభక్త హనుమాన్

(తెలుగు)

(సంపూర్ణ రామాయణము యొక్క 14 రీల్ గేవాకలర్‌లో చూపబడుచున్నది)

రీగల్ ఖైరతాబాద్, చిత్రా టాకీస్ సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు 3-30, 6-30, 9-30 గం॥

మార్కండేయ- వరంగల్.

(Cima) (పూర్ణ వారి విడుదల.)

ఆంధ్రప్రదేశ్ లోని ఆబాలగోపాలము పొగడుచున్న మహోజ్వల పౌరాణిక చిత్రము.

శ్రావ్యమైన సంగీతము & మనోహరనృత్యములు గల గొప్ప వినోదరస గాథ

బి. ఏ. యస్. ప్రొడక్షన్స్ వారి

పెంచలకోన

(తెలుగు)

నటవర్గము: నాగేశ్వరరావు- అంజలిదేవి- రంగారావు- రేలంగి- ఏ. వి. సుబ్బారావు- పుష్పవల్లి- సంధ్య- ఇ వి. సరోజ- గుమ్మడి- (గెస్టుఆర్టిస్టు)

నిర్మాత & దర్శకుడు:- బి. ఏ. సుబ్బారావు. సంగీతము - ఎస్. రాజేశ్వరరావు.

దీపక్ మహల్ & ప్యారడైజ్

హైద్రాబాద్. సికింద్రాబాద్. (ఎయిర్ కండిషన్డ్)

నేడు 3 ఆటలు.- 3-0. 6-15 మరియు 9-30 గం॥

రాజరాజేశ్వరి - వరంగల్.

[Cima] నవయుగ రిలీజ్.

స్వర్గీయ దూడ వీరాస్వామిరెడ్డి

రాజమండ్రి సభలో జోహార్లు

రాజమండ్రి, ఏప్రిల్ 11

తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెసు ఉపాధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు సభ్యులు శ్రీ దూడ వీరాస్వామిరెడ్డి రక్తపోటు జబ్బువలన యీనెల 7వ తేదీ తెల్లవారు జామున 4 గంటలకు ఆకస్మికముగా మృతిచెందారు

ఆయన మరణంపట్ల సానుభూతి సూచకంగా రాజమండ్రి పట్టణంలోని దుకాణములన్నీ మూసివేయబడి, సంపూర్ణహర్తాళ్ చేయబడింది శ్రీ వీరాస్వామిరెడ్డి, భౌతికదేహాన్ని పూలమాలలతోను, కాంగ్రెసు పతాకములతోను అలంకరించబడినబండిపైఉంచి రోగించి నరసింహారావుపేట శ్మశానవాటికలో అంత్యక్రియలు గావింపబడినవి

పట్టణంలోని కాంగ్రెసు ప్రముఖులు, కార్యకర్తలు ప్రజలు సుమారు రెండువేలమంది పాల్గొన్నారు

ఈ సందర్భంలో నిన్న సాయంత్రం శ్రద్ధానంద ఘాట్‌లో డా॥ కె ఎల్ నరసింహారావుగారి అధ్యక్షతను సంతాపసభ జరిగింది

అన్నిరంగాలలో ప్రముఖ పాత్ర వహించి, సామాన్య ప్రజల సమస్యలలో యెక్కువశ్రద్ధతో పనిచేసి, దేశంకోసం, కాంగ్రెసుకోసం అపార సేవ చేసిన, అకుంఠిత ప్రజాసేవకుడు శ్రీ వీరాస్వామిరెడ్డి గుణవిశేషాలను కొనియాడుతూ శ్రీ కొవ్విడి లింగరాజు, ("గోదావరి" సంపాదకులు) శ్రీ పాలకోడేటి సూర్యప్రకాశరావు (ఎడిటర్ ప్రేమజ్యోతి) శ్రీ మద్దూరి శివరామకృష్ణయ్య (గవర్నమెంట్ ప్లీడర్) శ్రీ పి భాస్కరరావు (అడ్వొకేట్) శ్రీ పాలాటి అప్పారావు (కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్), శ్రీ కలబరిగి రామారావు (కార్యదర్శి ఐ॥యల్ టి డి వర్కర్సు యూనియన్) శ్రీ వనం నాగేశ్వరరావు, శ్రీ కుసును నాగన్న (మున్సిపల్ కౌన్సిలర్లు), శ్రీ రాయపూడి రామకృష్ణారావు, శ్రీ మామిడి అప్పారావు, శ్రీ కస్తూరి సుబ్బారావు, శ్రీ కె మార్కండేయులు, శ్రీ పుండవల్లి శంకర శోభేశ్వరరావు (కన్వీనర్ భారతసేవక సమాజ్) శ్రీ యామన వెంకటస్వామి, శ్రీ సలుమూరు పోతరాజు యింకా పలువురు ప్రముఖులు ఉపన్యసించారు

శ్రీ వీరాస్వామి రెడ్డిగారి మృతి పట్ల పురప్రజల తరపున సానుభూతి తెలియచేస్తూ, ఆయన ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తూ తీర్మానంచేయబడింది

కవిజ్ఞాపకాలు

గుబ్బా బుచ్చయ్యగారి వెంకటేశంకమీషన్ ఏజంటు.

టెలిఫోన్ నెం 4941

హైద్రాబాదు, ఏప్రిల్ 11

120 - శేర్లు పల్లా ఒక్కంటికి

దొడ్డుబియ్యం	49-8-0	52-0-0
నెంబర్లు కొ॥	52-8-0	54-0-0
సాంబర్లు కొ॥	57-0-0	60-0-0
సాంబర్లు పా॥	66-0-0	71-0-0
నూకలు	88-0-0	89-0-0
వరంగల్ సాం॥ పా॥	70-0-0	78-0-0
కందులు పెద్దవి	45-8-0	46-0-0
కందులు చిన్నవి	39-0-0	41-0-0
మినుములు	52-8-0	53-0-0
సెనగలు	87-4-0	87-8-0
బెల్లం	81-0-0	86-0-0
పెసర్లు కొత్తవి	54-0-0	58-8-0
తెల్లజొన్నలు	88-0-0	98-0-0
పచ్చ జొన్నలు	82-8-0	88-0-0
మిరపకాయలు	120-0-0	160-0-0
పసుపు		55-0-0
వుల్లిగడ్డ కొ॥	7-8-0	10-0-0
చింతపండు కొ॥	82-0-0	86-0-0
చింతపండు పా॥	20-0-0	24-0-0
నల్ల వులవలు		88-0-0
తెల్ల నువ్వులు	100-0-0	110-0-0
బోధన్ శక్కర	(సం॥15)	107-0-"
పెద్దకందిపప్పు	58-0-0	68-0-0
చిన్నకందిపప్పు	51-0-0	55-0-0
సెనగపప్పు		44-8-0
పెసరపప్పు	78-0-0	80-0-0
మినుపపప్పు	70-0-0	73-0-0
బంకపిండి	48-8-0	49-0-0
ఆముదాలు		60-8-0

12 శేర్ల మణుగు

అల్లం	8-8-0	4-0-0
యెల్లిగడ్డ	8-8-0	6-0-0
పల్కు నూనె		14-18-0
ఆలుగడ్డలు		8-6-0

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.

సిద్దంబర్ బజారు, ఫోన్ 4890

హైద్రాబాద్, ఏప్రిల్ 11

బంగారం	112-4-0
అశోకచీపులు	112-8-0
సవరను	72-0-0
వెండి తు 100 కి	196-0-0
వెండి తు 1 కి,	1-15-9

రక్షణ దళాల వార్తలు

భారతదేశ రక్షణ వ్యయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

భారతదేశ రక్షణ వ్యయం విషయంలో యిటీవల పార్లమెంటులో చర్చ జరిగినప్పుడు కొందరు సభ్యులు విపరీతమైన అభిప్రాయాలను ప్రకటించడం జరిగింది కొందరుఆయుధాలను పూర్తిగా త్యజించాలన్న మిథ్యావాదాన్ని, మరికొందరు పొరుగు దేశమైన పాకిస్థాన్ దురాక్రమణ వాంఛలను అరికట్టడానికి ఆయుధాల సంఖ్యను ఎక్కువచేయాలని వాదించడం జరిగింది ఈ చర్చకు ప్రధాని సమాధానంచెపుతూ భారత ప్రభుత్వం యొక్క ఆశయాలులక్ష్యాలు ఏమైనా, వాస్తవిక పరిస్థితులను నిర్లక్ష్యంచేయడానికి వీలులేదన్నారు రక్షణ వ్యయాన్ని తగ్గించి, దురాక్రమణలను అహింసాయుతంగా ఎదుర్కొనాలని ఆచార్య కృపలానీ చేసిన సూచనకు శ్రీ నెహ్రూ సమాధానం చెపుతూ, ప్రస్తుత పరిస్థితులలో దేశసరిహద్దులను కాపాడే కార్యతను తప్పించుకోడానికి వీలులేదని చెప్పారు,

రక్షణ వ్యయం పెంపుదల గురించి మరికొన్ని విమర్శలువచ్చాయి రక్షణ వ్యయం పెరుగుదల సాయుధ బలాల పెంపుదలకు ఉద్దేశించబడలేదు జాతీయ సైనిక విద్యార్థి దళం, లోక్ సహాయక సేన, ద్వితీయ ప్రపంచయుద్ధ కాలంనాటి పాత పరికరాల స్థానే కొత్త వాటిని సమకూర్చడం మొదలైన వాటికోసం వ్యయం పెరిగింది

ఈ ఏడాది రక్షణ వ్యయం గత 5 సంవత్సరాలకంటె ఎక్కువే అయినా కేంద్ర ప్రభుత్వ మొత్తంఆదాయంలో రక్షణ వ్యయం నిష్పత్తి నూటికి 11 వంతులు మాత్రమే

నాగప్రాంతంలో రక్షణ చర్యలు

నాగప్రాంతంలో రక్షణ చర్యలకు నియోగించబడిన సైనికులు, పోలీసు సిబ్బంది, పాలక సిబ్బందికి అవసరమైన వస్త్రాలు గత 6 సంవత్సరాలుగా విమానాలద్వారా అందచేయబడుతున్నాయి తడవకు 6,500 పౌండ్ల బరువుగల వస్తువులు సురక్షిత ప్రాంతంలో విమానాల ద్వారా క్రిందకు వేయడం జరుగుతున్నది

నౌకా దళం అభివృద్ధికృషి

భారత నౌకాదళం అభివృద్ధికి 1957-58 లో జరిగిన కృషిని ఉపరక్షణ మంత్రి శ్రీ కె రఘురామయ్య ఇటీవల లోకసభలో వివరించారు నౌకాదళంబిల్లు 1957 నవంబరు- డిసెంబర్ లో పార్లమెంటుచేత ఆమోదించబడి 1958 జనవరి 1వ తేదీన శాసనమైంది ఈ సంవత్సరంలోని ఐయన్ యస్ మైసూరు నౌక భారత నౌకాదళంలో చేర్చబడింది నాలుగు గని విధ్వంసక నౌకలు కూడ భారత నౌకాదళంలో చేర్చబడ్డాయి

బొంబాయిలోని నౌకాశ్రయం అభివృద్ధి చేయడానికి కృషి సాగుతున్నది అధికారులకు, రేటింగులకు యుద్ధవ్యూహ శిక్షణ యివ్వడానికి కొచ్చిన్‌లో నౌకాదళ శిక్షణకేంద్రం ఏర్పాటు చేయబడింది లోన్‌వాలాలోని నౌకాదళ ఇంజనీరింగ్ కళాశాలలో తొలి జట్టు అభ్యర్థులు శిక్షణకోసం చేరారు

85 వ ఏట అడ్వొకేట్ మృతి

హైద్రాబాద్, ఏప్రిల్ 11

సోంపేట బార్ సీనియర్ సభ్యుడు శ్రీ పర్గిడ పట్టాభిరామయ్య ఏప్రిల్ 6 వ తేదీ రాత్రి తన 85 వ ఏట చనిపోయారు ఆయనకు ఒక కుమారుడు, ఇరువురు కుమార్తెలు ఉన్నారు

సికింద్రాబాద్ జిల్లా పద్మశాలి సంఘం

హైద్రాబాద్, ఏప్రిల్ 11

పద్మశాలి యువకుల సమావేశము సికింద్రాబాదునందు శ్రీ పి రామయ్య అధ్యక్షతన జరుపబడెను అందు యువకుల సాధక, బాధకాల విషయమై చర్చించబడెను శ్రీ కె రాజారాం జిల్లా పద్మశాలిసంఘ కార్యదర్శి మరియు యితరులు తమ తమ అభిప్రాయములను తెలిపినారు.

నగర పద్మశాలి యువజనసంఘ అధ్యక్షులగు సచ్చిదానందం తమ అభిప్రాయమును సెలవిచ్చినారు.

నగర పద్మశాలి యువజనసంఘ కార్యదర్శి శ్రీ చిలువేరు ప్రహ్లాదగారు అభిప్రాయమునిచ్చుచు నగర పద్మశాలి సంఘంనుండి ప్రతి విషయం పరిష్కరించుటకుగాను సికింద్రాబాద్ యువకులు సంఘం యొక్క సభ్యత్వమును ఎక్కువ సంఖ్యలో చేర్పించగలరని ప్రార్థించినారు

శ్రీ చిలువేరు ప్రహ్లాద కార్యదర్శి హైద్రాబాద్, సికింద్రాబాద్ యువకులు ఏకమై యువక మహాసభ జరుపుటకు కంకణము కట్టుకొనవలెననినిచ్చిన వించిరి

అడ్వొకేట్ల సంఘ వార్షికోత్సవం

హైద్రాబాద్, ఏప్రిల్ 11

ఆంధ్రప్రదేశ్ హైకోర్టుఅడ్వొకేట్ల సంఘ వార్షికోత్సవం, ఏప్రిల్ 18 వ తేదీ సాయంత్రము 5-30 గంటలకు సంఘ ఆవరణలోజరుగుతుంది ప్రధాన వ్యాయమూర్తి శ్రీ పి చంద్రారెడ్డి అధ్యక్షత వహిస్తారు సాయంత్రము 6-30 కి వినోద ప్రదర్శనం, 8-30 కి విందుఏర్పాటయ్యాయి

వైమానిక దళానికి ఆధునిక సాధన సంపత్తులు

న్యూఢిల్లీ ఏప్రిల్ 11

1947 వ సంవత్సరం నుంచి ఇంతవరకు భారత వైమానికదళం ఏవిధముగా విస్తృతం చేయబడుతూ వచ్చిందో ఆధునిక సాధన సామగ్రులను సమకూర్చడంద్వారా ఆదళంలో ఏవిధంగా అభివృద్ధి సాధించబడుతుందో వైమానికదళ ప్రధానిఎయిర్ మార్షల్ ఎస్ ముఖర్జీ యీవాళ ఉదయం ఇక్కడ రక్షణశాఖ తృతీయ వైజ్ఞానిక మహాసభలో ప్రసంగిస్తూ క్లుప్తంగా ముచ్చటించారు

దేశంలో వైమానిక పరిశ్రమలు నెలకొల్పి అభివృద్ధిచెయ్యాలని ఆరంగములో సిబ్బందికి తగినంత శిక్షణ సౌకర్యాలు కల్పించాలని భారతప్రభుత్వం రెండు ప్రధాన నిర్ణయాలు తీసుకొందని, ఆనిర్ణయాలకు అనుగుణంగా ఇప్పుడు పురోగతి సాధించబడుతోందని ఎయిర్ మార్షల్ ముఖర్జీ అన్నారు

వైమానికదళం ఎదుర్కొంటున్న సమస్యలను గురించి ప్రస్తావిస్తూ ఆ సమస్యలను పరిష్కరించేందుకు విజ్ఞానులు కృషిచెయ్యాలని విజ్ఞానులు సాయుధ దళాల సిబ్బంది మధ్య పరస్పర సహకార భావం పెంపొందుతున్నందుకు తాను హర్షిస్తున్నానని కూడా ముఖర్జీ అన్నారు

త్రివిధ సాయుధ దళాల సాంకేతికాభివృద్ధి సంస్థలను సమన్వయపరిచి రక్షణ వ్యవహార పరిశోధక, అభివృద్ధి వ్యవస్థలను నెలకొల్పిన విధానాన్ని గురించి బ్రిగేడియర్ బి డి కపూర్ ప్రసంగించారు

నూలు వస్త్రాల ఎగుమతుల పెరుగుదల

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

భారతదేశంనుంచి 1957 వ సంవత్సరంలో 88 కోట్ల 91 లక్షల 40వేల గజాల నూలు వస్త్రాలు ఎగుమతి అయ్యాయి 1956 నాటికంటే యీ ఎగుమతులు మొత్తం 14కోట్ల58లక్షల గజాలు ఎక్కువ

లోకసభలో శ్రీ డి సి శర్మ అడిగిన ఒక ప్రశ్నకు వ్రాతమూలకంగా బదులు చెబుతూ కేంద్ర వాణిజ్య, పారిశ్రామిక మంత్రి, శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి పైసమాచారం తెలియజేశారు

ఈ ఎగుమతులవల్ల 1956 లో 66 కోట్ల 99 లక్షల రూపాల విలువైన విదేశీ మారక ద్రవ్యం లభించగా, 1957లో 64 కోట్ల 10 లక్షల రూపాల విలువైన విదేశ మారక ద్రవ్యం లభించిందని కూడా మంత్రి తన సమాధానంలో పేర్కొన్నారు

పెన్సిలిన్ ఉత్పత్తి పెరుగుదల

పింప్రీ ఫ్యాక్టరీలో ఉత్పత్తిఅయిన పెన్సిలిన్ విక్రయాల మొత్తం 1956-57లో 54 లక్షల రూపాలు కాగా 1957-58 లో ఆ మొత్తం ఒక కోటి 80 లక్షల రూపాలకు పెరిగింది

లోకసభలో శ్రీ వి పి నాయర్ అడిగిన ఒక ప్రశ్నకు లిఖితంగా సమాధానం చెబుతూ, కేంద్ర వాణిజ్య, పారిశ్రామిక శాఖామంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి పైసమాచారం తెలియజేశారు

భువనగిరిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

భువనగిరి, ఏప్రిల్ 11

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం భువనగిరి ఎన్. ఇ ఎస్ బ్లాకులో జరిగింది రాయగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన డా॥ జమలుద్దీన్ సహకారంతో ఉత్సవందిగ్విజయంగా జరిగింది

ఆర్గురు బీద హరిజన స్త్రీలకు ఖద్దరు చీరలుబహూకరించబడినవిసాయింత్రం శ్రీ మధుసూదనరావు నాయుడు అధ్యక్షతలో బహిరంగసభ జరిగింది భువనగిరి ఎన్. ఇ ఎస్ బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసర్, శ్రీ ఎన్ రమణారెడ్డి ఈ దినోత్సవప్రాముఖ్యమును వివరించారు ప్రముఖోన్నత పాఠశాల హెడ్‌మాస్టర్ కూడ మాట్లాడారు.

అమెరికా, కెనడాల నుంచి గోధుమ దిగుమతి

మద్రాసు, ఏప్రిల్ 11

9 వేల టన్నుల కెనడా గోధుమను తీసుకొని సిటీఆఫ్ వెల్లింగ్టన్ అనేఅవిరి నౌక యీనెల 2వ తేదీన మద్రాసు హార్బరును చేరుకుంది ఈ నౌక ఇక్కడ రెండువేలటన్నుల గోధుమను దిగుమతిచేసి కలకత్తా రేవుకు తీసుకు వెడుతుంది

ఏప్రిల్ 1వ తేదీన శాంత వెలిమియా అనే అవిరి నౌక 9750 టన్నుల అమెరికాగోధుమతో విశాఖపట్నం హార్బరు చేరుకుంది ఈ నౌక అక్కడ 8000 టన్నుల గోధుమను దిగుమతిచేసి మిగిలిన మొత్తంతో కలకత్తా రేవుకు వెడుతుంది

మద్రాసు, విశాఖపట్నం రేవులలో దిగుమతి చేయబడిన గోధుమను అక్కడ కేంద్ర నిల్వల డిపోలకు పంపిస్తున్నారు



అమెరికా విడుదల చేయనున్న రెండో ఎక్స్‌ప్లోరర్ ఉపగ్రహంలో అమర్చబడనున్న అతిచిన్న టేప్ రికార్డర్ యంత్రం

కేరళ ప్రభుత్వం సాధించిన కృషి

నంబూద్రిపాద్ వివరణ

అమృతసర్, ఏప్రిల్ 11

కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ ఎం ఎస్. నంబూద్రిపాద్ నిన్న కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెసులో ప్రసంగిస్తూ కేరళ ప్రభుత్వం నిరుద్యోగం, ఆహార కొరత, పరిపాలనలోని అవినీతిని తొలగించగలిగిందనీ, కమ్యూనిస్టులుఅధికారంలోనికి వచ్చిన తరువాత కేరళలో పార్టీ గౌరవం పెరిగిందనీ పేర్కొన్నారు

కేరళలో ఒక సంవత్సరం పాటు కమ్యూనిస్టుపార్టీ ప్రభుత్వం జరిపిన పరిపాలనను గురించి ఆయనొక నివేదికను సమర్పిస్తూ తమ రాష్ట్రంలో జనాభా ఎక్కువైనందున నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందన్నారు. ఎన్నో పరిమితులకు లోబడి పనిచేస్తూకూడ ప్రజాభ్యుదయానికి చాలకృషి చేసిందన్నారు

హైద్రాబాద్ పురపాలక సంఘం

హైద్రాబాద్ పురపాలకసంఘము యొక్క త్రైమాసము జరుగు సమావేశము దారుల్‌షఫా యందు ఉన్న కార్పొరేషన్ హాలులో 1958 సం॥ ఏప్రియల్ 18 వ తేది (శుక్రవారము) సా॥ 4-0 గం॥ లకు ఈ క్రింది విషయములు చేర్చుచుటకుగాను జరుగును -

(1) గతసభాచర్య ధ్రువీకరణ
(2) ప్రశ్నలు
(3) ఆక్ట్రాయ్ జాయింట్ కమిటి చైర్మన్ ఎన్నిక విషయములో ఆక్ట్రాయ్ జాయింట్ కమిటి తీర్మానము
(4) స్టాండింగ్ కమిటి తీర్మానము - ముతికిపేటల నిర్మూలము కొరకు ఇంజినీరింగ్ శాఖలో అధికస్టాఫ్‌ను నియమించుటకు అనుమతి విషయమై
(5) స్టాండింగ్ కమిటి తీర్మానము - పోలీసుశాఖ యొక్క ఫైర్ సర్వీస్ బ్రాంచికి ఇవ్వవలసిన రు 15,000/- చెల్లించుట విషయమై
(6) స్టాండింగ్ కమిటి తీర్మానము - శ్రీ షేక్ అహమ్మద్ లైసెన్సు ఇన్‌స్పెక్టర్‌కు వజీఫా అనుమతి విషయమై.
(7) జాయింట్ ఆక్ట్రాయ్‌కమిటి తీర్మానము - ఆక్ట్రాయ్ నమూనా జాబితా విషయమై
(8 జాయింట్ ఆక్ట్రాయ్ కమిటి తీర్మానము - ఆక్ట్రాయ్ నిబంధనలు ప్రకారము సరకు యొక్క నిజమైన తూనికమీద ఆక్ట్రాయ్ పన్ను విధించువిషయమై
(9) జాయింట్ ఆక్ట్రాయ్ కమిటి తీర్మానము - హైద్రాబాద్ పురపాలక సంఘము, సికింద్రాబాద్ పురపాలక సంఘము మరియు సికింద్రాబాద్ క్యాన్‌టోన్‌మెంట్ బోర్డులమధ్య ప్రవేశ పెట్టవలసిన డ్రాఫ్ట్ అగ్రిమెంటు విషయమై
(10) రీవెన్‌సెన్ కమిటి తీర్మానము - 1957 సం॥ అక్టోబరు, నవంబరు, డిసెంబరు నెలలో జరిగిన పనిచూపు స్టేట్‌మెంట్ల విషయమై
(11) వాటర్ మీటర్లను నిర్మించుటకొరకు కాలపరిమితి మంజూరి విషయములో శ్రీ సైయద్ అహమద్ కౌన్సిలర్‌గారి తీర్మానము
(12) వాటర్ మీటర్లను పెట్టుకొనుటలో నిర్బంధన చేయకూడదని శ్రీ గులామ్ మహమ్మద్, అంద్ ఖాన్ లోధీలయొక్క ప్రతిపాదన
(13) తోపఖానా మెయిన్‌రోడ్లమీద తిరుగుజంతువులను కట్టుబాటులో నుంచు విషయమై శ్రీ గులామ్‌మహమ్మద్, ఖాన్‌లోధీల యొక్క ప్రతిపాదన
(14) మునిసిపల్ సరిహద్దులలో గ్యాస్‌తోనిండిన బెలూన్ల వ్యాపారమును ఆపుదల విషయమై శ్రీ గులామ్‌మహమ్మద్, ఖాన్‌లోధీల ప్రతిపాదన
(15) స్టాండింగ్ కమిటి తీర్మానము - 1956 సం॥ మునిసిపల్ కార్పొరేషన్ ఆక్టు-మునిసిపల్ కార్పొరేషన్ ఆక్టుయొక్క 257 సెక్షను-ఇన్‌టిగ్రేషన్ విషయమై
(16) స్టాండింగ్ కమిటి తీర్మానము - బల్దియా సహకారసంఘము యొక్క డిమాండ్ల విషయమై
(17) స్టాండింగ్ కమిటి తీర్మానము - మునిసిపల్ మజ్‌దూర్ సభ యొక్క డిమాండ్ల విషయమై
(18) స్టాండింగ్ కమిటి తీర్మానము - గౌరవకుష్ఠురోగ స్పెషలిస్టును నియమించు విషయములో
(19) లాకమిటి తీర్మానము - కార్పొరేషన్ సమావేశమందు లైసెన్సు ముసాయిదాకొరకు ప్రశ్నలడుగు విషయమై
(20) స్టాండింగ్ కమిటి తీర్మానము - మేయర్‌కు, కార్పొరేషన్ సభ్యులకు యివ్వవలసిన ప్రయాణపుబత్తా, రోజుబత్తా రేట్లవిషయమై
(21) స్టాండింగ్ కమిటి తీర్మానము - మునిసిపల్ మజ్‌దూర్ సభ డిమాండ్లలో కొన్ని హంగముల విమర్శన విషయమై
(22) స్టాండింగ్ కమిటి తీర్మానము - గౌలిపురావద్ద పురపాలక సంఘమునకు చెందిన భూమిని శ్రీ కె అంజయ్యకు విభాగించి ఇచ్చు విషయమై
(23) స్టాండింగ్ కమిటి తీర్మానము - మార్కెట్లు, కసాయి దుకాణముల శాఖలలో స్టాఫ్‌ను తగ్గించు విషయమై,
(24) లాకమిటి తీర్మానము - హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మరియు స్వంతఇండ్ల ఎజమానులచే నియమింపబడిన పాకీవాండ్ల విధులను క్రమపరచు 1956 సం॥ యొక్క హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఆక్టుయొక్క సెక్షన్ 586 (48) ప్రకారము లైసెన్సు విషయమై
(25) వర్క్సు కమిటి తీర్మానము - 1957 సం॥ డిసెంబర్ నెల మరియు 1958 సం॥ జనవరి నెలలకొరకు భవననిర్మాణ పర్మిట్లసెక్షన్ యొక్క స్టేట్ మెంట్లు విషయమై,
(26) బసంతిబంగళావద్ద ఉన్న మామిడిపండ్ల మండి వేలం విషయమై కార్యదర్శిగారి విన్నపము
(27) చౌనినాద్ అలిజేగ్ వద్దఉన్న ఉద్యానవనమును మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ ఉద్యానవనమని పేరు పెట్టుటకు శ్రీ యం ఐన్సిలాల్ జైస్వాల్ కార్పొరేషన్ సభ్యులుగారి ప్రతిపాదన

సం॥ ప్రేమ్ చంద్

మునిసిపల్ కార్యదర్శి

Edited Printed Publishedby N Narotham Reddy M A for the Golkonda Publications Ltd at the Golkonda PressHyderabad